ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -211 పేజీలు - 12 వెల - 03/- ఆదివారం9 నవంబర్ 2025



# ఎర్రచందనం స్మగ్లర్లపై ఉక్కుపాదం...!

## అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ హెచ్చరిక

**కీలక స్మగ్లర్లను ఇప్పటికే గుర్తించాం**


**ఆపరేషన్ మొదలుపెడితే వెనుదిరిగేది లేదు**

**అటవీ శాఖ అధికారులతో మంత్రి సమీక్ష**



అమరావతి,**నవంబర్ 08,(రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్రప్రదేశ్‌లో ఎర్రచందనం స్మగ్లర్లపై ఉక్కుపాదం మోపుతామని, ఈ వ్యవహారంలో ఇప్పటికే నలుగురు కింగ్‌పిన్‌లను గుర్తించామని అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. శనివారం తిరుపతి జిల్లాలో పర్యటించిన ఆయన, మామండూరు అటవీ ప్రాంతంతో పాటు మంగళంలోని ఎర్రచందనం గోదామును పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్‌లో అటవీ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించి మీడియాతో మాట్లాడారు. మిగతా 2లో.







# డిసెంబర్ 1 నుంచి 19 వరకు

## పార్లమెంట్ శీతాకాల సమావేశాల తేదీలు ఖరారు..

**రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం**

**ఫలప్రదమైన చర్చ జరగాలని కిరణ్ రిజిజు ట్వీట్**



**,నవంబర్ 08,(రిపబ్లిక్ న్యూస్)**
పార్లమెంట్ శీతాకాల సమావేశాల షెడ్యూల్ ఖరారైంది. డిసెంబర్ 1వ తేదీ నుంచి 19వ తేదీ వరకు ఈ సమావేశాలు జరగనున్నాయి. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. మిగతా 2లో.

# నాలుగు కొత్త వందే భారత్ రైళ్లు

**వారణాసిలో నాలుగు కొత్త వందే భారత్ రైళ్ల ప్రారంభం**

**ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా పచ్చజెండా**

**బెంగళూరు, ఖజురహో, సహరాన్‌పూర్, ఢిల్లీకి**

**ప్రజలకు సౌకర్యవంతమైన ప్రయాణం, కనెక్టివిటీయే లక్ష్యం**

**కీలక మార్గాల్లో గణనీయంగా తగ్గనున్న ప్రయాణ సమయం**



**,నవంబర్ 08,(రిపబ్లిక్ న్యూస్)**
ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన పార్లమెంటరీ నియోజకవర్గమైన ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి నుంచి నాలుగు కొత్త వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఈరోజు జెండా ఊపి ప్రారంభించారు. బనారస్ రైల్వే స్టేషన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో బనారస్–ఖజురహో, లక్నో–సహరాన్‌పూర్, ఫిరోజ్‌పూర్–ఢిల్లీ, ఎర్నాకులం–బెంగళూరు మార్గాల్లో ఈ కొత్త సెమీ–హైస్పీడ్ రైలు సర్వీసులను ఆయన జాతికి అంకితం చేశారు. మిగతా 2లో.

# టీడీపీతోనే బీసీలకు రాజకీయ స్వాతంత్ర్యం..

**కురుబ సోదరులను గుండెల్లో పెట్టుకుంటాం: మంత్రి లోకేశ్**

**టీడీపీకి అండగా నిలిచిన కురుబ సోదరులను మరువమన్న మంత్రి**

**కనకదాస జయంతిని అధికారికంగా రాష్ట్ర పండుగగా నిర్వహిస్తామని ప్రకటన**

**కళ్యాణదుర్గంలో భక్త కనకదాస విగ్రహాన్ని ఆవిష్కరించిన లోకేశ్**



2లో.

# మృతి చెందిన న్యాయవాదుల కుటుంబాలకు పరిహారం.

**రూ.46కోట్లు విడుదలకు జీవో జారీ చేసిన ప్రభుత్వం.**

**1150 న్యాయవాదుల కుటుంబాలకు అండగా ప్రభుత్వం.**

**రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ వెల్లడి.**

**న్యాయవాదుల సంక్షేమాన్ని విస్మరించిన జగన్- దుయ్యబట్టిన మంత్రి ఫరూక్.**



2లో.

# రేంవత్ సభలకు జనం కరువు

**కొడంగల్ నుంచి జనాలను రప్పిస్తున్నారు**

**జూబ్లీహిల్స్ ప్రచారంలో హరీష్ రావు విమర్శలు**



హైదరాబాద్,,**నవంబర్ 08,(రిపబ్లిక్ న్యూస్)** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి కర్రు కల్చి వాత పెట్టబోతున్నారని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు జోస్యం చెప్పారు. ముఖ్యమంత్రి రోడ్ షోలకు జూబ్లీహిల్స్ ప్రజలు రావడం లేదని తన సొంత నియోజక వర్గం కొడంగల్ నుంచి జనాలను ఇక్కడికి రేవంత్ రెడ్డి తరలిస్తున్నారని విమర్శించారు. మిగతా 2లో.


# క్లైమాక్స్‌లో ప్రచారం

- జోరులో కాంగ్రెస్- కానరాని కేసీఆర్
- అభ్యర్థిని పట్టించుకోని బీజేపీ
- జూబ్లీహిల్స్‌లో రసవత్తరంగా ముక్కోణం




2లో.

# తిరుమల లడ్డూ నెయ్యి కల్తీ కేసు.. సుబ్బారెడ్డి పాత్ర ?



అమరావతి,,**నవంబర్ 08,(రిపబ్లిక్ న్యూస్)**
తిరుమల శ్రీవారి లడ్డూ తయారీకి కల్తీ నెయ్యి సరఫరా చేసిన వ్యవహారంలో టీటీడీ అప్పటి చైర్మన్ సుబ్బారెడ్డి పాత్ర అనుమానాస్పదంగా ఉందని సీబీఐ ఆధ్వర్యంలోని సిట్ బృందం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కు తెలిపింది. ఈ నేపథ్యంలో లావాదేవీలపై అనుమానం ఉంటే బ్యాంక్ ఖాతాల వివరాలు కోరవచ్చని తెలిపింది సిట్ బృందం. మిగతా 2లో.

# పనితీరు మారకపోతే పక్కనపెట్టేస్తా


**ఎమ్మెల్యేలు సరిగ్గా పనిచేయడం లేదు**

**48 మంది ఎమ్మెల్యేలలో నిర్లక్ష్యం**

**ప్రభుత్వ కార్యక్రమాల పట్ల తీవ్ర అశ్రద్ధ**

**పెన్షన్ల పంపిణీకీ దూరం ఉంటున్నారు**

**ఎమ్మెల్యేలపై సీఎం చంద్రబాబు సీరియస్**



అమరావతి,**నవంబర్ 08,(రిపబ్లిక్ న్యూస్)** టీడీపీ ఎమ్మెల్యేల్లో 48 మంది పూర్తిగా దారి తప్పారని చంద్రబాబునాయుడు గుర్తించారు. ఎన్నిసార్లు చెప్పిన వికపోవడంతో నోటీసులు జారీ చేయాలని నిర్ణయించుకున్నారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనకపోవడం, ప్రవర్తనలో లోపాలు ఉన్న 48 మంది ఎమ్మెల్యేలకు వెంటనే నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. మిగతా 2లో.

# ఎర్రచందనం స్మగ్లర్లపై ఉక్కుపాదం

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "ఎర్రచందనం చెట్టుకు గొప్ప ఆధ్యాత్మిక చరిత్ర ఉంది. ఇది సాక్షాత్తు వేంకటేశ్వరస్వామి గాయం నుంచి పుట్టిందని పురాణాలు చెబుతున్నాయి. అలాంటి పవిత్రమైన సంపదను కొందరు అక్రమంగా తరలిస్తున్నారు. శేషాచలం అడవుల్లో స్మగ్లర్లు దాదాపు 2 లక్షల చెట్లను నరికి ఉంటారని అధికారులు అంచనా వేస్తున్నారు" అని ఆవేదన వ్యక్తం చేశారు. స్మగ్లింగ్‌ను అరికట్టేందుకు ఇప్పటికే ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేశామని, జిల్లాల ఎస్పీలతో సమీక్ష నిర్వహించామని తెలిపారు. ఎర్రచందనం అక్రమ రవాణాను పూర్తిగా కట్టడి చేసేందుకు కర్ణాటక ప్రభుత్వంతో ఒప్పందం చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నామని, ఈ విషయంపై సీఎం సిద్దరామయ్యను కోరినట్లు పవన్ కల్యాణ్ వెల్లడించారు. "ఇప్పటికే నలుగురు ప్రధాన స్మగ్లర్లను గుర్తించాం. వారిని పట్టుకునేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ఒకసారి ఆపరేషన్ మొదలుపెడితే వెనుదిరిగే ప్రసక్తే ఉండదు. 'ఆపరేషన్ కగార్'ను అమలు చేస్తున్న ఈ దేశంలో స్మగ్లర్ల ఆట కట్టించడం పెద్ద కష్టం కాదు" అని ఆయన స్పష్టం చేశారు. స్మగ్లర్లు స్వచ్ఛందంగా ఈ అక్రమ కార్యకలాపాలను ఆపకపోతే అటవీ చట్టం ప్రకారం వారి ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని పవన్ కల్యాణ్ హెచ్చరించారు. పర్యావరణాన్ని ధ్వంసం చేస్తే చూస్తూ ఊరుకోబోమని, ఈ అక్రమ నరికివేతలో స్థానిక ప్రజలు, తమిళనాడు కూలీలు భాగస్వాములు కావొద్దని విజ్ఞప్తి చేశారు. ఎర్రచందనాన్ని కాపాడే బాధ్యత వేంకటేశ్వరస్వామి భక్తులపై కూడా ఉందని ఆయన గుర్తుచేశారు.అయితే, పట్టుబడకుండా స్మగ్లింగ్‌లో తరలిపోయిన ఎర్రచందనం ఇంకా చాలా ఉందని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఒక అంచనా ప్రకారం, ఆ ఐదేళ్ల కాలంలో రూ. 8 వేల కోట్ల నుంచి రూ. 10 వేల కోట్ల విలువైన ఎర్రచందనం స్మగ్లింగ్ జరిగిందని తెలిపారు. మన రాష్ట్రం నుంచి తరలిపోయిన ఎర్రచందనం కర్ణాటకలో పట్టుబడగా, ఆ రాష్ట్ర ప్రభుత్వం వాటిని వేలం వేసి రూ. 140 కోట్లు సొమ్ము చేసుకుందని పవన్ కళ్యాణ్ గుర్తు చేశారు. ఇంత భారీ స్థాయిలో స్మగ్లింగ్ జరుగుతున్నా, గత ప్రభుత్వంలో ఉన్న మంత్రులు ఎవరూ దీనిపై బాధ్యత తీసుకోలేదని ఆయన విమర్శించారు. శేషాచలం అడవుల్లో ఇప్పుడు పెద్ద పెద్ద ఎర్రచందనం చెట్లు లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎర్రచందనం స్మగ్లింగ్‌పై నియంత్రణ కోసం ఇతర రాష్ట్రాల మధ్య సమన్వయం అవసరమని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. తమ ఎర్రచందనం నేపాల్ వంటి ఇతర దేశాల్లో కూడా దొరుకుతోందని తెలిపారు. అన్ని రాష్ట్రాల మధ్య ఏపీకి ఒప్పందం ఉండాలని, ఎక్కడ దొరికినా ఆ ఎర్రచందనాన్ని తమ రాష్ట్రానికి అప్పగించేలా ఒప్పందం జరిగిందని ఆయన వివరించారు. ఉమ్మడి కడప జిల్లాలోని రెండు, మూడు జోనల్ ప్రాంతాల్లో స్మగ్లింగ్ విపరీతంగా జరుగుతోందని, ఈ స్మగ్లింగ్‌కు పాల్పడుతున్న నలుగురు కింగ్ పిన్‌లను గుర్తించామని, త్వరలో వారిని పట్టుకుంటామన్నారు. "ఎవ్వరూ చందనం చెట్లు నరికే వృత్తిలోకి వెళ్లకండి. తమిళనాడు వాళ్లకు కూడా ఇదే చెబుతున్నాను. ఇదే నా వార్నింగ్. స్మగ్లింగ్ జోలికి వెళితే తాట తీస్తాను" అని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. మహారాష్ట్రలో నిర్వహించిన 'ఆపరేషన్ కగర్' లాగా, ఇక్కడ మరో ఆపరేషన్ చేపడతామని తెలిపారు. ఎర్రచందనం జోలికి వెళితే తాట తీసి కూర్చోబెడతామని, మర్యాదగా వేరే పని చేసుకోమని ఆయన హితవు పలికారు.ఎర్రచందనం చెట్లు కొట్టాలంటే భయపడే స్థితికి తీసుకువస్తామని, ఎందుకంటే ఒక చెట్టు కొడితే చరిత్రలో యుద్ధాలు జరిగాయని గుర్తుచేశారు. ఇతర రాష్ట్రాల్లోని ఓడరేవుల ద్వారా ఎర్రచందనం తరలిపోయే అంశంపై కూడా దృష్టి పెడుతున్నామని పవన్ కళ్యాణ్ తెలిపారు

# మృతి చెందిన న్యాయవాదుల కుటుంబాలకు పరిహారం.

**అమరావతి ,నవంబర్ 08,(రిపబ్లిక్ న్యూస్)**

రాష్ట్రంలో మరణించిన న్యాయవాదుల కుటుంబాలకు పరిహారం అందించడంలో భాగంగా కూటమి ప్రభుత్వం రూ. 46 కోట్లు మొత్తాన్ని మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు రాష్ట్ర న్యాయ,మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ శనివారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. 2020 – ఏప్రిల్ నుండి రాష్ట్రవ్యాప్తంగా మరణించిన 1150 మంది న్యాయవాదుల కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలిచేందుకు విడుదల చేసిన మ్యాచింగ్ గ్రాంట్ ను ఏపీ అడ్వకేట్స్ సంక్షేమ నిధి ఖాతా కు జమచేస్తామని తెలిపారు. మరణించిన ఒక్కొక్క న్యాయవాది కుటుంబానికి న్యాయవాదుల సంక్షేమ నిధి కమిటీ ఇచ్చే మొత్తానికి అదనంగా ప్రభుత్వం తరపు పరిహార భాగంగా రూ. 4 లక్షలు చొప్పున వారి నామినీలకు అందజేయడం జరుగుతుందని మంత్రి ఫరూక్ తెలిపారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ పర్యవేక్షణలో మరణించిన న్యాయవాదుల కుటుంబాలకు సంబంధించిన నామినీలకు పరిహారం మొత్తాన్ని పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. లి

**న్యాయవాదుల సంక్షేమాన్ని విస్మరించిన జగన్- దుయ్యబట్టిన మంత్రి ఫరూక్**

ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ పాలనలో న్యాయవాదుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించారని న్యాయశాఖ మంత్రి ఫరూక్ ధ్వజమెత్తారు. గత ప్రభుత్వ హయాంలో దివంగత న్యాయవాదుల కుటుంబాలను జగన్ ప్రభుత్వం ప్రభుత్వంబాధ్యతారాహిత్యంగా గాలికి వదిలేశారని మంత్రి ఫరూక్ దుయ్యబట్టారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం, అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నదని ఫరూక్ పేర్కొన్నారు. రాష్ట్రంలో న్యాయ వ్యవస్థ పటిష్టతకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. న్యాయవాదుల సంక్షేమానికి కార్యాచరణ బద్ధంగా ప్రభుత్వం అన్ని సంక్షేమ చర్యలను చేపడుతున్నదని న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.

## డిసెంబర్ 1 నుంచి 19 వరకు పార్లమెంట్ శీతాకాల సమావేశాల తేదీలు ఖరారు..

(మొదటి పేజీ తరువాయి)

ఈ తేదీలను సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' ద్వారా ప్రకటిస్తూ, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేలా, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఫలప్రదమైన, అర్థవంతమైన చర్చలు జరగాలని ఆశిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. 2014లో నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జరుగుతున్న అత్యంత క్లుప్తమైన శీతాకాల సమావేశాల్లో ఇది ఒకటి కావడం గమనార్హం. గతేడాది శీతాకాల సమావేశాలు నవంబర్ 25న ప్రారంభమై డిసెంబర్ 20న ముగిశాయి. 26 రోజుల వ్యవధిలో లోక్‌సభ 20 సార్లు, రాజ్యసభ 19 సార్లు సమావేశమయ్యాయి. ఆ సెషన్‌లో లోక్‌సభ ఉత్పాదకత 54.5 శాతంగా, రాజ్యసభ ఉత్పాదకత 40 శాతంగా నమోదైంది. అప్పుడు ఐదు బిల్లులను ప్రవేశపెట్టగా, 'భారతీయ వాయుయాన్ విధేయక్ 2024' బిల్లును ఉభయ సభలు ఆమోదించాయి. ఇటీవల జరిగిన వర్షాకాల సమావేశాలు జూలై 21 నుంచి ఆగస్టు 21 వరకు 21 రోజుల పాటు జరిగాయి. ఆ సమావేశాల్లో తరచూ అంతరాయాలు ఏర్పడటంతో ఉభయ సభల్లో ఉత్పాదకత గణనీయంగా తగ్గింది. లోక్‌సభ కేవలం 31 శాతం, రాజ్యసభ 38.8 శాతం ఉత్పాదకతను మాత్రమే నమోదు చేశాయి. ఆ సెషన్‌లో 15 బిల్లులు చట్టరూపం దాల్చాయి.

## టీడీపీతోనే బీసీలకు రాజకీయ స్వాతంత్ర్యం..

(మొదటి పేజీ తరువాయి)

టీడీపీకి అండగా నిలిచిన కురుబ సోదరులను ఎప్పటికీ మరువబోమని, వారిని గుండెల్లో పెట్టుకుని చూసుకుంటామని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ భరోసా ఇచ్చారు. భక్త కనకదాస 538వ జయంతిని పురస్కరించుకుని కళ్యాణదుర్గంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్త కనకదాస విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం లోకేశ్ ప్రసంగించారు. తన పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు ఇకపై కనకదాస జయంతిని రాష్ట్ర పండుగగా అధికారికంగా నిర్వహిస్తున్నామని, ఇది తన జీవితంలో మరిచిపోలేని రోజని అన్నారు. తన యువగళం పాదయాత్రలో కురుబ సోదరుల సమస్యలను దగ్గర నుంచి చూశానని, వారి కోరిక మేరకే కనకదాస జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించామని లోకేశ్ గుర్తుచేశారు. కురుబల ఆరాధ్య దైవమైన బీరప్ప గుడులను టీటీడీ సహకారంతో నిర్మిస్తామని, పూజారులకు గౌరవ వేతనం అందించేందుకు త్వరలోనే జీవో విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా నిలిచిపోయిన కురుబ కమ్యూనిటీ భవనాలను రాబోయే 12 నెలల్లో పూర్తి చేస్తామన్నారు. గొర్రెల పెంపకందారుల కోసం షెడ్ల నిర్మాణం, బీమా సౌకర్యం, దాణా, మేత భూముల సమస్యలను పరిష్కరించి వారి ఆదాయాన్ని పెంచేందుకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.

## రేంవత్ సభలకు జనం కరువు

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మహిళలకు రూ. 2, 500 ఇస్తామన్నారని.. అవి ఇవ్వకుండా ఈ ప్రభుత్వం మోసం చేసిందని మండిపడ్డారు. మహిళలకు రూ. 2,500 రావాలంటే బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ఓటర్లకు సూచించారు. హామీలు ఎగ్గొట్టినా గెలిపించారని సీఎం రేవంత్ రెడ్డి మీకు ఇచ్చిన హామీలు అమలు చేయడని వివరించారు. శనివారం సాయంత్రం షేక్ పేట అంబేద్కర్ నగర్‌లో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీశ్ రావు మాట్లాడుతూ.. దురదృష్టం కొద్ది మీరంతా అమితంగా ఇష్టపడి గెలిపించుకున్న మాగంటి గోపీనాథ్ అనారోగ్య కారణంగా చనిపోయారన్నారు. మగదిక్కు లేని ఆ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా నిలబడిందని స్పష్టం చేశారు. గోపీనాథ్ ఆశయాలు ముందుకు తీసుకెళ్లేందుకు ఆయన సతీమణి సునీతకు బీఆర్ఎస్ పార్టీ టికెట్ కేటాయించిందని గుర్తు చేశారు. అలాంటి వేళ బాధతో.. దు:ఖంతో ఉన్న ఆడబిడ్డ సునీతను కాంగ్రెస్ పార్టీ నాయకులు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సునీతమ్మను అవహేళన చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు బుద్ధి చెప్పాలని జూబ్లీహిల్స్ ఓటర్లకు ఆయన సూచించారు. గోపీనాథ్ మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి పేద ప్రజలకు, బస్తీ వాసులకు అండగా నిలిచారని చెప్పారు. నియోజక వర్గం నుంచి

ఎదురీతకు లేడీ నిలుచుంటే అటు వైపు రౌడీ నిలబడ్డారని ఆయన వ్యంగ్యంగా అన్నారు. ఎవరు గెలవాలి? లేడీనా? రౌడీనా? అంటూ నియోజకవర్గ ప్రజలను ఈ సందర్భంగా ప్రశ్నించారు. మీ కష్టాలు.. మీ సమస్యల పరిష్కరించేందుకు సునీతమ్మతోపాటు మేమంతా మీకు అండగా ఉంటామని ఈ సందర్భంగా బస్తీ వాసులకు హరీశ్ రావు హామీ ఇచ్చారు.

## తిరుమల లడ్డూ నెయ్యి కల్తీ కేసు.. సుబ్బారెడ్డి పాత్ర ?

(మొదటి పేజీ తరువాయి)

ఈ కేసులో దర్యాప్తును కొలిక్కి తీసుకువచ్చేందుకే సుబ్బారెడ్డి వివరాలు కోరుతున్నామని సిట్ బృందం హైకోర్టుకు నివేదించింది. అయితే, తను, తన సతీమణి బ్యాంకు ఖాతాల వివరాలు కోరడాన్ని హైకోర్టులో టీటీడీ మాజీ చైర్మన్ సుబ్బారెడ్డి సవాల్ చేశారు. అయితే, ఈ విషయంపై కౌంటర్ దాఖలు చేసింది సిట్ బృందం. కొన్ని కంపెనీలు సరఫరా చేసిన నెయ్యిలో కల్తీ జరిగినట్లు తేలినప్పటికీ సుబ్బారెడ్డి ఆయా కంపెనీలపై చర్యలు తీసుకోలేదని పేర్కొంది సిట్ బృందం. అయినా కూడా టీటీడీకి కల్తీ నెయ్యి సరఫరా చేసేందుకు సుబ్బారెడ్డి ఆయా సంస్థలకు అనుమతి ఇచ్చారని పేర్కొంది. ఈ నేపథ్యంలో సుబ్బారెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేయాలని కోరింది. ఈ కేసులో సుబ్బారెడ్డి లావాదేవీలనూ, అనుమానం వస్తే బ్యాంకు ఖాతాను కూడా పరిశీలించే అధికారం దర్యాప్తు అధికారికి ఉంటుందని సిట్ బృందం స్పష్టం చేసింది.

# పనితీరు మారకపోతే పక్కనపెట్టేస్తా

(మొదటి పేజీ తరువాయి)

తీరు మారకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శనివారం అమరావతిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ శ్రేణులతో సమావేశమైన సీఎం, పెన్షన్ల పంపిణీ, సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత వంటి కార్యక్రమాలపై సమీక్షించారు. ప్రజల సమస్యలను పరిష్కారానికి ఎమ్మెల్యేలు ఎంత మంది అందుబాటులో ఉంటున్నారో తెలుసుకున్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కులు కాల పరిమితి తీరిపోయే వరకూ పంపిణీ చేయకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పెన్షన్ల పంపిణీ, సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసే కార్యక్రమాల్లో 48 మంది ఎమ్మెల్యేలు పాల్గొనకపోవడం సీఎం దృష్టికి వచ్చింది. బ్యాక్ ఆఫీసు, ప్రోగ్రాం కమిటీకి ఆదేశాలు జారీ చేస్తూ, ఆ ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చి వివరణ కోరాలని సూచించారు. వివరణ సంతృప్తికరంగా లేకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పేదల సేవలో భాగంగా పెన్షన్ల పంపిణీలో మంత్రులు, ఎమ్మెల్యేలు తప్పకుండా పాల్గొనాలని సీఎం ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని, కార్యకర్తలు, ప్రజలతో మాట్లాడాలని సూచించారు. టీడీపీ కార్యకర్తలకు ఇన్సురెన్స్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో కూడా ఎమ్మెల్యేలు తప్పకుండా పాల్గొనాలి. పనిచేసిన వారందర్నీ కలుపుకుని వెళ్లాలన్నారు. ప్రతి శుక్రవారం నియోజకవర్గ టీడీపీ కార్యాలయాల్లో జరిగే ప్రజా విజ్ఞప్తుల కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పాల్గొనాలి. పాల్గొనకపోతే పార్టీ కేంద్ర కార్యాలయం వివరణ తీసుకోవాలి ఆదేశించారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు గతంలో కంటే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తోందన్నారు. పేదలకు ఎన్నోకష్టాల్లో ఉంటే సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకుంటారు. వారికి మంజూరు అయిన డబ్బులు కూడా ఇవ్వడానికి ఎమ్మెల్యేలకు తీరిక లేకపోతే ఇక వారికి ప్రజా సేవ చేయడానికి అర్హత ఏముంటుందన్న ప్రశ్నలు వస్తున్నాయి. సీఎం ఆర్ఎఫ్ చెక్కులకు మూడు నెలల పరిమితి ఉంటుంది. ఇష్యూ చేసిన తేదీ నుంచి మూడు నెలల పాటు చెక్కులు పంపిణీ చేయకపోవడం వల్ల అవి తిరిగి వస్తున్నాయి . కొత్తగా చెక్కులు జారీ చేయాల్సిన పరిస్థితి వస్తోంది. ఇది సీఎంను అసహనానికి గురి చేసింది. ఇప్పటి వరకూ చూశామని ఇక పనితీరు మార్చుకోకపోతే పక్కన పెట్టాలని నిర్ణయించుకున్నట్లుగా తెలుస్తోంది.

# నాలుగు కొత్త వందే భారత్ రైళ్లు

ఈ ప్రారంభోత్సవం అనంతరం జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఈ వందే భారత్ రైళ్లు దేశంలో కనెక్టివిటీని మెరుగుపరచడమే కాకుండా, ప్రజలకు మరింత సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందిస్తాయని తెలిపారు. "వందే భారత్, నమో భారత్, అమృత్ భారత్ వంటి రైళ్లు భారతీయ రైల్వేలో ఒక నవశకానికి పునాదులు వేస్తున్నాయి" అని ఆయన పేర్కొన్నారు. అభివృద్ధి చెందిన దేశాల ఆర్థిక ప్రగతిలో మౌలిక సదుపాయాలు కీలక పాత్ర పోషిస్తాయని, భారత్ కూడా అదే మార్గంలో వేగంగా ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు.

**కొత్త రూట్ల వివరాలు:బనారస్–ఖజురహో:** ఈ రైలు వారణాసి, ప్రయాగ్‌రాజ్, చిత్రకూట్ వంటి పుణ్యక్షేత్రాలను యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశమైన ఖజురహోతో కలుపుతుంది. దీనివల్ల



ప్రస్తుతం ప్రత్యేక రైళ్లలో పడుతున్న సమయం కన్నా 2 గంటల 40 నిమిషాలు ఆదా అవుతుందని కేంద్ర ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. **లక్నో–సహరాన్‌పూర్:** ఈ మార్గంలో ప్రయాణ సమయం సుమారు గంట వరకు తగ్గనుంది. లక్నో, బరేలీ, మొరాదాబాద్, సహరాన్‌పూర్ ప్రయాణికులకు ఇది ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. పవిత్ర నగరమైన హరిద్వార్‌కు వెళ్లేవారికి కూడా ఇది సౌకర్యంగా ఉంటుందని అధికారులు వివరించారు. **ఫిరోజ్‌పూర్–ఢిల్లీ:** పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్, పాటియాలా వంటి కీలక నగరాలను దేశ రాజధాని ఢిల్లీతో వేగంగా అనుసంధానించే ఈ రైలు, ప్రయాణ సమయాన్ని 6 గంటల 40 నిమిషాలకు తగ్గిస్తుంది. సరిహద్దు ప్రాంతాల్లో వాణిజ్యం, పర్యాటకం, ఉపాధి అవకాశాలను పెంచడానికి ఈ సర్వీస్ దోహదపడుతుందని కేంద్రం పేర్కొంది. **ఎర్నాకుళం–బెంగళూరు:** దేశంలోని రెండు ప్రధాన ఐటీ, వాణిజ్య కేంద్రాలైన ఈ నగరాల మధ్య ప్రయాణ సమయాన్ని ఈ వందే భారత్ రైలు 2 గంటలకు పైగా తగ్గిస్తుంది. కేరళ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల మధ్య ఆర్థిక కార్యకలాపాలు, పర్యాటకాన్ని ప్రోత్సహించడానికి ఇది ఎంతగానో ఉపయోగపడనుంది.

# క్లైమాక్స్‌లో ప్రచారం

- జోరులో కాంగ్రెస్- కానరాని కేసీఆర్
- అభ్యర్థిని పట్టించుకోని బీజేపీ
- జూబ్లీహిల్స్‌లో రసవత్తరంగా ముక్కోణం

హైదరాబాద్,**నవంబర్ 08,(రిపబ్లిక్ న్యూస్)**

రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక పోలింగ్ తేదీ సమీపించింది. ఆదివారం ప్రచారం ముగియనుంది. ఆయా రాజకీయపార్టీల ప్రచారం క్లైమాక్స్‌కు చేరింది. సోమవారం మైకులు మూగబోనున్నాయి. ఇంటింటి ప్రచారంలో అనేక మతులబులు జరిగే అవకాశాలు లేకపోలేదని సమాచారం. మూడు పార్టీల అభ్యర్థులు డబ్బును నీళ్లలా ఖర్చుపెడుతున్న నేపథ్యంలో గెలుపుపై అంచనాలు, ఉహాగానాలు పెరిగిపోతున్నాయి. వందల కోటు ఖర్చు పెడుతున్నాయనే ప్రచారం సైతం ఉంది. ఆయా మీడియా సంస్థలు, ఇతర ఏజెన్సీలు సర్వేలు సైతం నిర్వహిస్తున్నాయి. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్ తరపున ముఖ్యమంత్రితో సహా మంత్రులు, ఇతర సీనియర్ నేతలు ప్రచారంలో చురుగ్గా పాల్గొంటున్నారు. తమ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఏకరువు పెడుతున్నారు. రాజీవ్‌గాంధీ విజన్‌ను ఓటర్ల దృష్టికి తెస్తున్నారు. అదే బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత తరపున ప్రచారానికి ఆపార్టీ అధినేత కేసీఆర్ రాకపోవడం గమనార్హం. హరీష్‌రావు తండ్రి చనిపోవడంతో




కేటీఆరే అంతా తానై వ్యవహరిపస్తున్నాడు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై అరోపణలు, విమర్శలు చేస్తున్నారు. ఇకపోతే బీజేపీ అభ్యర్థి లంకల దీపక్‌రెడ్డి తరపున స్థానిక కేంద్ర మంత్రులు, ఒకరిద్దరు ఇతరులు ప్రచారానికి వచ్చారు. కానీ కీలకమైన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మాలా సీతారామన్ వస్తానని చెప్పి రాలేదు. రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ, ఎంపీ తేజస్వీ సూర్య, అన్నామల్లే, పురంధేశ్వరి తదితరులు సైతం ప్రచారంలో పాల్గొనలేదు. ఈ విషయంలో ఆ పార్టీలో అసంతృప్తి నెలకొందనే ప్రచారం జరుగుతున్నది. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్ రేవంత్‌రెడ్డి ప్రభుత్వ చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చెబుతూ ప్రచారంలో దూసుకుపోతున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి గోపినాథ్ మరణాన్ని సెంటిమెంట్ కింద వాడుకుంటూనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను గులాబీ నేతలు ఏజెండా చేస్తున్నారు. ఇక బీజేపీ విషయానికొస్తే దివంగత మాగంటి గోపినాథ్ మరణాన్ని కేంద్ర మంత్రి బండి సంజరుకుమార్ వివాదాస్పదం చేసే ప్రయత్నం చేశారు. సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

ఇదిలావుండగా హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ఉప ఉన్నిక నేపథ్యంలో కీలక ప్రకటన చేశారు. ఈనెల 11 సాయంత్రం నుంచి 15వ తేదీసాయంత్రం వరకు ఆంక్షలు అమల్లో ఉంటాయని ప్రకటించారు. నిర్దేశించిన సమయాల్లో మద్యం దుకాణాలతోపాటు హొటళ్లు, రెస్టారెంటులు, క్లబ్బులు మూసివేయాలని ఆదేశించారు. నియోజకవర్గంలో 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, ఐదుగురు అంతకంటే ఎక్కువ మంది గుమిగూడరాదని స్పష్ట చేశారు. కాగా జూబ్లీహిల్స్‌లో దాదాపు 4.01 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. వీరిని ప్రభావితం చేసేందుకు మూడు పార్టీల అభ్యర్థులు నానాతిప్పలు పడుతున్నారు. 11న పోలింగ్ బూత్‌లకు ఓటర్లు వచ్చేలా అభ్యర్థులు వ్యక్తిగత శ్రద్ధతీసుకుంటున్నారు. బూత్‌లవారీగా ఇప్పటికే కమిటీలు వేసి రప్పించేందుకు శ్రమిస్తున్నారు. ఈ ముక్కోణపు పోటీపట్ల దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. సోషల్‌మీడియాను సైతం అభ్యర్థులు ప్రచారానికి ఉపయోగించుకుంటున్నారు. అనేక ఉహాగానాల నేపథ్యంలో అటు పార్టీలు, ఇటు అభ్యర్థులు పోటాపోటీగా ఉప ఎన్నిక బరిని సవాల్‌గా తీసుకున్నారు.




# కురుబలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం

## గుడికట్ల పూజారులకు గౌరవవేతనం అందిస్తాం


## భైరవానితిప్ప ప్రాజెక్టును పూర్తిచేస్తాం

## ఆర్ డి టి. ఎఫ్ సి ఆర్ ఏ ను పునరుద్ధరణకు చర్యలు తీసుకున్నాం

## భక్త కనకదాస జయంతి సభలో మంత్రి నారా లోకేష్







**అనంతపురం కళ్యాణదుర్గం,నవంబర్ 08,(రిపబ్లిక్ న్యూస్):** తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచిన కురుబ సోదరులను మరువం, గుండెల్లో పెట్టుకుని చూసుకుంటామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. శనివారం కళ్యాణదుర్గంలో రాష్ట్ర స్థాయి భక్త కనకదాస 538వ జయంతి సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్త కనకదాస విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు. అనంతరం మంత్రి లోకేష్ మాట్లాడుతూ ... తెలుగుదేశం అంటేనే బీసీల పార్టీ. పార్టీ ఆవిర్భావం నుంచి బీసీలు అన్ని విధాలుగా టీడీపీకి అండగా నిలిచారన్నారు. ఇప్పుడు మేము బీసీలను బలోపేతం చేయడానికి అన్నివిధాలుగా కృషిచేస్తున్నామన్నారు. మహా భక్తుడు కనకదాస జయంతి సందర్భంగా భక్త కనకదాస విగ్రహావిష్కరణ చేశారు. జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించడం నా జీవితంలో మార్చిపోలేని రోజన్నారు. ఒకే రోజు మూడు పండుగలను కురుబ సోదరులతో కలిసి జరుపుకోవడం నా అదృష్టమన్నారు. ప్రజల్లో దైవ భక్తిని పెంచి చైతన్యం తీసుకొచ్చారని ఆయన జీవితాన్ని ప్రజలకు అంకితం చేశారన్నారు. ఆయన జీవితాన్ని భక్తికి, ప్రజలకు అంకితం చేశారని, అహంకారం అనేది పోతే మోక్షం వస్తుందని చెప్పిన గొప్పవ్యక్తన్నారు. ఆయన జీవితం మనకు స్ఫూర్తని ఆయన చూపిన మార్గంలో సమాజం నడవాలన్నారు.

### భైరవానితిప్ప ప్రాజెక్టును పూర్తిచేస్తాం

భైరవతిప్ప ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసింది టీడీపీ, పూర్తిచేసేది కూడా టీడీపీనే అని ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేస్తామని, కరువుసీమలో కార్ల పంట పండించిన చరిత్ర టీడీపీదేనన్నారు. నిరుద్యోగ యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు కల్పించేందుకు ఇపుడు పరిశ్రమలు తీసుకొస్తున్నామని ఆయన తెలిపారు. జిల్లాలో హార్టికల్చర్ కు సాయం అందిస్తామని తలసరి ఆదాయంలో 5వ స్థానంలో ఉన్న జిల్లాను 3వ స్థానంలోకి తీసుకొస్తామన్నారు.

### ఆర్డిటి ఎఫ్ సి ఆర్ ఏ ను పునరుద్ధరిస్తాం

దశాబ్దాలుగా మన జిల్లాలో ఆర్ డీటీ సంస్థ అనేక సేవలు అందిస్తోందని హాస్పటల్స్, పాఠశాలలు, స్వయం ఉపాధి పరంగా సేవలు అందజేస్తున్నారన్నారు. వారి లైసెన్సు పునరద్ధరణ ఆలస్యమైందని , నేను బాధ్యతగా తీసుకుని కేంద్రంతో మాట్లాడి లైసెన్సును పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకున్నామని తెలియజేశారు. ఇకపై వారి కార్యక్రమాలను ముందుకు తీసుకెళతామన్నారు.

టీడీపీ వల్లే బీసీలకు రాజకీయ స్వాతంత్ర్యం వచ్చిందని 3,132 కి.మీ.లు పాదయాత్ర చేసినప్పుడు ఉపకులాలను కలిశామన్నారు. మీ సమస్యలను నేరుగా తెలుసుకున్నాని ఆ సమస్యలను పరిష్కరించే వరకు నిద్రపోనన్నారు. ఫైర్ బ్రాండ్ మంత్రి సవితమ్మ మీకు ఉన్నారు, చెప్పిన పని అయ్యేవరకు ఆమె వదిలిపెట్టరని కితాబిచ్చారు.ఎంపీ పార్థసారధి కేంద్రంతో పోరాడుతున్నారని, నిధులు తెచ్చేందుకు కష్టపడుతున్నారు. కేంద్రం నుంచి రావాల్సిన సంక్షేమ పథకాలతో కురుబలకు అనుసంధానం చేసి ముందుకు తీసుకెళ్ళండని ఆయన పేర్కొన్నారు.

### అనంతపురం జిల్లాకు రుణపడి ఉంటాం

ఉమ్మడి అనంతపురం జిల్లాకు మా కుటుంబం రుణపడి ఉంటుంది. ఎన్టీఆర్ ను 3సార్లు శాసనసభకు పంపి నా మామ నందమూరి హరికృష్ణ గారిని ఒకసారి గెలిపించారన్నారు, మరొక మామ బాలకృష్ణను మూడుసార్లు గెలిపించి శాసనసభకు పంపిన గొప్పనేల అనంతపురమని ఆయన గుర్తు చేశారు. ఈ నేలకు మేము ఎంతచేసినా తక్కువేనని , జీవితాంతం మీకు రుణపడి ఉంటామన్నారు. అనంతపురం అంటే టీడీపీ, టీడీపీ అంటేనే అనంతపురం. టీడీపీని కురుబలు గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటూ వస్తున్నారన్నారు. కురుబలను ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చేసింది టీడీపీ. 2014 నుంచి 2019 వరకు టీడీపీ ప్రభుత్వం కురుబ సామాజికవర్గ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుందన్నారు. కురుబ కార్పొరేషన్ ను టీడీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కురుబ కమ్యూనిటీకి వివిధ సంక్షేమ కార్యక్రమాల కోసం రూ.300 కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. గొర్రెల కొనుగోలుకు సబ్సిడీ రుణాలు, బీమా కూడా ఇచ్చాం. 50శాతం సబ్సిడీతో రూ. 4 లక్షల వరకు రుణసౌకర్యం కల్పించామన్నారు. కమ్యూనిటీ భవనాలు నిర్మించామని, కురుబ సామాజిక వర్గాన్ని రాజకీయంగా టీడీపీ ప్రోత్సహించిందన్నారు.

### వైసీపీ హయాంలో చీకటిరాజ్యం

2019 నుంచి 2024 వరకు చీకటి రాజ్యం చూశాం. బీసీ సోదరుల్లో తిరుగుబాటు వచ్చింది. 94శాతం సీట్లతో కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారు. పాదయాత్రలో కురుబ సోదరులు కనకదాసుగారి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించాలని నన్ను కోరారు. వారి కోరిక మేరకు ఈరోజు అధికారికంగా కనకదాసు జయంతిని నిర్వహిస్తున్నాం.

బెర్రప్ప పేరుతో గుడులను టీటీడీ సహకారంతో కట్టిస్తాం. పూజారులకు త్వరలోనే గౌరవవేతనం అందజేస్తాం. గతంలో కురుబ సోదరులకోసం అనేక కమ్యూనిటీ భవనాలు ప్రారంభించాం. అసంపూర్తిగా నిలిచిపోయిన కురుబ భవనాలను వచ్చే 12నెలల్లో పూర్తిచేస్తాం. ఆదరణ పథకం కింద పనిముట్లు అందించే కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్తాం. కురుబ సోదరులకు ఇన్సూరెన్స్, షెడ్లు కోరారు. పంచాయితీరాజ్ మంత్రిగా ఉన్న పవనన్న ఆవుల కోసం షెడ్లు ఏర్పాటుచేస్తున్నారు. ఆయనతో మాట్లాడి కురుబల కోసం షెడ్లు ఏర్పాటుచేసేందుకు కృషిచేస్తామని మంత్రి లోకేష్ చెప్పారు. యువగళంలో నేను ఇచ్చిన అన్ని వాగ్దానాలను గుర్తుంచుకున్నాను. నా పాదయాత్రలో నేను కురుబ సమాజాన్ని కలిసి, వారి బాధలను ప్రత్యక్షంగా చూశాను. కనకదాసు గారి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తామని ఇచ్చిన హామీని నేడు నెరవేర్చాం, బెర్రప్ప దేవాలయాలను నిర్మించడానికి ప్రభుత్వం సహాయం చేస్తుంది. కురుబ పూజారులకు గౌరవవేతనం జీవో త్వరలో విడుదల చేస్తాం. కురుబల దేవాలయాలకు పూజాధికాల కోసం ఆర్థికసాయం అందిస్తాం. బీమా పథకాన్ని ఎలా అమలు చేయాలో పరిశీలన చేస్తాం. మేత భూములు, దాణా, మందులు, షెడ్లు వంటి సమస్యలను కురుబ సోదరులు నా దృష్టికి తెచ్చారు. వాటన్నింటినీ ఈ ప్రజాప్రభుత్వం తప్పకుండా పరిష్కరించి, మీ ఆదాయాన్ని మెరుగుపర్చేందుకు కృషిచేస్తుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి కురుబ సవిత, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, హిందూపురం ఎంపీ పార్థసారధి, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు, గుమ్మనూరు జయరాం, దగ్గుబాటి ప్రసాద్, ఎంఎస్ రాజు, పల్లె సింధూర రెడ్డి, బండారు శ్రావణి, కురుబ కార్పొరేషన్ ఛైర్మన్ దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.






# త్వరలో బీసీలకు ఆదరణ - 3 పథకం

## కురుబల విజ్ఞాపనలకు సీఎం ఆమోదం -భక్త కనకదాస జయంతి సభలో మంత్రి సవిత







**అనంతపురం కళ్యాణదుర్గం, నవంబర్ 08,(రిపబ్లిక్ న్యూస్)** వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి బీసీలంతా అండగా నిలవాలని రాష్ట్ర బీసీ సంక్షేమశాఖ మంత్రి ఎస్.సవిత పిలుపునిచ్చిరు.

### గుడికట్ల పూజారులకు గౌరవవేతనం

భక్త కనకదాసు జయంతి సభలో మంత్రి సవిత మాట్లాడుతూ.... అన్న ఎన్టీఆర్ స్ఫూర్తితో బీసీల పక్షపాతిగా పనిచేస్తున్న మంత్రి లోకేష్ కు అభినందనలు. కురుబ కులం నీతి, నిజాయతీకి మారుపేరు. లోకేష్ పాదయాత్రలో బీసీలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నారు. రాయలసీమలో అధికంగా ఉన్న కురుబ కులస్తులను గుర్తించి కనకదాసు జయంతిని అధికారికంగా నిర్వహించడం, విగ్రహావిష్కరణ చేయడం సంతోషంగా ఉంది. బీసీలు తెలుగుదేశం పార్టీకి బ్యాక్ బోన్ వంటి వారు. గుడికట్ల పూజారులకు గౌరవవేతనం ఇవ్వడం హర్షణీయం. గొర్రెల ఇన్సూరెన్స్ పై చంద్రబాబు, లోకేష్ చర్చిస్తున్నారు. త్వరలో ఇన్సూరెన్స్ ప్రకటించబోతున్నారు. ఆదరణ-1, ఆదరణ-2 తెచ్చింది చంద్రబాబు గారు, ఆదరణ %-% 3 తెచ్చేది కూడా చంద్రబాబు గారే. ఇటీవల కార్పోరేషన్ల బాధ్యులతో చర్చించాం. ఫెన్సింగ్, ఎల్ ఈడీ లైట్లు, గొర్రెల ఉన్ని కటింగ్ మిషన్లు అడిగితే ఇవ్వడానికి ముఖ్యమంత్రి ఆమోదించారు. చంద్రబాబు కురుబలకు పెద్దపీట వేశారు. నాకు బీసీ వెల్ఫేర్ మంత్రిగా బాధ్యతలు అప్పగించారని అన్నారు.


### భైరవానితిప్ప ప్రాజెక్టు పూర్తిచేయండి

కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ... కురుబల మనసు పాలలాంటి స్వచ్ఛమైనది. మేము పిలిచిన వెంటనే కనకదాసు కాంస్య విగ్రహ ఆవిష్కరణకు లోకేష్ గారు విచ్చేయడం ఆనందంగా ఉంది. కురుబలకు న్యాయం చేసేందుకు అన్ని రకాలుగా సహాయ, సహకారాలు అందిస్తున్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకునే, పట్టుదల ఉన్న నాయకుడు లోకేష్. మా ప్రాంతం పూర్తిగా కరువు ప్రాంతం, అభివృద్ధి చేయడం మీతోనే సాధ్యం. 2019-24 వరకు వైసీపీ మా ప్రాంతాన్ని విస్మరించింది. భైరవానితిప్ప ప్రాజెక్టును పూర్తిచేయాలన్నది మా కోరిక. నూటికి 95శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. ఆ ప్రాజెక్టును పూర్తిచేయాల్సిందిగా సురేంద్రబాబు విజ్ఞప్తిచేశారు.

### బిసి భవనాలను నిర్మించాలి: పార్ధసారధి

హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి మాట్లాడుతూ... ఈ రోజు భక్త కనకదాసు 538వ జయంతిని యువనేత లోకేష్ నేతృత్వంలో రాష్ట్రపండుగగా జరుపుకోవడం ఆనందంగా ఉంది. 2024లో రెండు లోక్ సభ, ఒక శాసనసభ ఇచ్చారు. భవిష్యత్తులో మరింతమందికి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలుగా అవకాశం ఇవ్వాలి. ఎన్టీఆర్ హయాం నుంచి కురుబలను ఆదుకున్న పార్టీ టీడీపీ. కుప్పంలో రూ.5 కోట్లతో కళ్యాణమండపం నిర్మించారు. గుడికట్ల పూజారులకు 5వేలు గౌరవ వేతనం జివో ఇవ్వడం హర్షణీయం. గొర్రెలు, గొర్రెల కాపరులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాల్సిందిగా కోరుతున్నాను. ఉమ్మడి అనంతపురం జిల్లాలో 9 కళ్యాణ మండపాలు నిర్మించుకున్నాం. వడ్డెర, యాదవ, మైనారిటీ కళ్యాణ మండపాలకు కూడా సహకారం అందిస్తున్నాం. ఉమ్మడి జిల్లాలో బీసీ భవన్ లు మంజూరు చేయాల్సిందిగా ఎంపీ పార్థసారథి కోరారు.

# ఘనంగా భక్త కనకదాస జయంతి వేడుకలు



**ఎమ్మిగనూరు, నవంబర్, 8,(రిపబ్లిక్ న్యూస్):**
భక్త కనకదాస జయంతి వేడుకలు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారి స్వగృహంలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో భక్త కనకదాస చిత్రపటానికి పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ భక్త కనకదాసు గొప్ప భక్త కవి, సంగీతకారుడు, తత్వవేత్త అని తెలిపారు. భక్త కనకదాసు తన కీర్తనలు , రచనలు ద్వారా సమాజంలోని అసమానతలను రూపుమాపేందుకు కృషి చేయడతో పాటు, సాక్ష్యాత్తు దైవాన్నే తన వైపు తిప్పుకున్నారన్నారు. అలాంటి మహానీయుని జయంతిని ప్రభుత్వం రాష్ట్ర పండువగా నిర్వహించడం ఆనందకరమన్నారు.

# మాజీ మంత్రి జోగి రమేష్ కుటుంబానికి భరోసా

## -పార్టీ అండగా ఉంటుందని ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు దేవినేని అవినాష్




**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 8 (రిపబ్లిక్ న్యూస్)**
మాజీ మంత్రివర్యులు జోగి రమేష్ పై కూటమి ప్రభుత్వం రాజకీయ ప్రేరితంగా అక్రమ కేసు నమోదు చేసి అరెస్ట్ చేసిన ఘటనపై, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పిన ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవినేని అవినాష్ అన్నారు. పార్టీ ఎల్లప్పుడూ జోగి రమేష్ కుటుంబానికి అండగా ఉంటుందని, న్యాయపోరాటం లో పూర్తి సహకారం అందిస్తా మని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు వేలంపల్లి శ్రీనివాస్, మల్లాది విష్ణు, డాక్టర్ మొండి తోక జగన్మోహనరావు, ఎమ్మెల్సీ ఎం.డి.రూహుల్లా, జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్‌చార్జ్ తన్నీరు నాగేశ్వరరావు, అలాగే రాష్ట్ర మరియు జిల్లా స్థాయిపలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.
తరువాత ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డాక్టర్ మొండితోక జగన్మోహనరావు మాట్లాడుతూ, "జోగి రమేష్ పై పెట్టిన కేసు పూర్తిగా రాజకీయ కక్షతో నిండినది. ప్రజల కోసం నిరంతరం సేవ చేసిన నాయకు డిని ఇలా టార్గెట్ చేయడం ప్రజాస్వామ్యానికి హానికరం. ప్రజలు ఈ అక్రమ చర్యలకు తగిన గుణపాఠం చెబుతారు," అని అన్నారు.

# నందిగామ పట్టణంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం




**ఎన్టీఆర్ జిల్లా నందిగామ, నవంబర్ 8 (రిపబ్లిక్ న్యూస్)**
ఎన్టీఆర్ జిల్లా నందిగామ నియోజకవర్గ కేంద్రంగా ఉన్న గాంధీ సెంటర్‌లో, నియోజకవర్గ ఎస్.సి.సెల్ ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ మొండితోక జగన్మోహనరావు పాల్గొని, ప్రజల నుండి సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ జగన్మోహనరావు మాట్లాడుతూ, ప్రభుత్వ వైద్య విద్యను ప్రైవేటు చేతుల్లోకి అప్పగించడం సామాన్య విద్యార్థుల భవిష్యత్తుకు ప్రమాదకరమని పేర్కొన్నారు. విద్య అందరికీ అందుబాటులో ఉండేలా ప్రభుత్వ విధానాలు ఉండాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్.సి.సెల్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గుత్తి కోటను సందర్శించిన కె ఎస్ కె ట్యూషన్ సెంటర్ విద్యార్థులు .

**గుత్తి నవంబర్ 08 (రిపబ్లిక్ న్యూస్ )**
అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలోని కెయస్కె ట్యూషన్ సెంటర్ల అధినేత సునీల్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులు,ఉపాధ్యాయులు గుత్తి కోటను సందర్శించారు. ముందుగా కెయస్కె ట్యూషన్ సెంటర్ నుండి గుత్తి కోట వరకు ర్యాలీగా వెళ్లగా విద్యా సంస్థల అధినేత సునీల్ కుమార్ ను విద్యార్థులను గుత్తి కోట సంరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు విజయభాస్కర్ చౌదరి మరియు కమిటీ సభ్యులు వారిని ఘనంగా స్వాగతం పలికారు.ముందుగా గుత్తి కోట సంరక్షణ సమితి సభ్యులు గుత్తి కోటను పర్యాటక కేంద్రంగా చేయాలని పట్టణంలోని గాంధీ చౌక్ నుండి కోట వరకు విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కె యస్ కె విద్యాసంస్థల అధినేత సునీల్ కుమార్, గుత్తి కోట సంరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు విజయభాస్కర్ చౌదరి మాట్లాడుతూ.. గుత్తి కోటను పర్యాటక కేంద్రంగా చేస్తే ఎంతోమంది నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి కలుగుతుందని వారు పేర్కొన్నారు. గతంలో గుత్తికొండలో ఎన్నో సినిమా షూటింగులు జరిగాయన్నారు
గుత్తి కోటను అశోకుడు నుంచి ఆంగ్లేయుల వరకు



ఎంత మంది రాజులు పరిపాలించాలని, విద్యార్థులను కోట మొక్క చరిత్ర గురించి వివరించారు. కోటలో ఎన్నో అద్భుతమైన కట్టడాలు ఉన్నాయన్నారు. విద్యార్థులకు చిన్నప్పటినుంచి ఇలాంటి కోట చరిత్ర గురించి పురాతన కట్టడాలను సందర్శించే అలవాటు చేస్తే వారికి ఓ అవగాహన వస్తుందన్నారు. అనంతరం కోట సంరక్షణ సమితి సభ్యులు కెయస్కె విద్యాసంస్థల అధినేత సునీల్ కుమార్ ను శాలవతో సత్కరించి సన్మానించారు. అనంతరం ఫిరంగి నమూనాను బహుకరించారు. గుత్తి కోటను సందర్శించడానికి వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు గుత్తి కోట సంరక్షణ సమితి సభ్యులు నీళ్ల ప్యాకెట్లు బిస్కెట్ల ను అందజేశారు. ఈ కార్యక్రమంలో కెయస్కె విద్యాసంస్థల అధినేత సునీల్ కుమార్, గుత్తి కోట సంరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు విజయభాస్కర్ చౌదరి, ఉపాధ్యక్షులు కరటికొండ సుధాకర్ నాయుడు, గౌరవ సలహాదారుడు బాబా సాహెబ్, సహాయ కార్యదర్శి శివకుమార్ చౌదరి,సోషల్ మీడియా కన్వీనర్ శివ, యువజన సమితి కన్వీనర్ హెచ్ఎం జిలాన్, పురావస్తు శాఖ సిబ్బంది ఆంజనేయులు కె యస్ కె ట్యుటోరియల్ విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేటలో వేద కుమార్ దంపతుల షష్టిపూర్తి వేడుకలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నవంబర్ 8 (రిపబ్లిక్ న్యూస్)** జగ్గయ్యపేట పట్టణానికి చెందిన వేద కుమార్, కన్యాకుమారి స్వగృహంలో ఘనంగా నిర్వహిం చిన వారి షష్టిపూర్తి శుభకార్యక్ర మంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), శ్రీమతి శ్రీదేవి (అమ్మాజి) తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులను అభినందించి, ఆయురారోగ్యా లతో, ఆనందసమృద్ధులతో సుదీర్ఘమైన జీవితం గడపాలని ఆశీర్వదించారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులు హాజరై వేడుకను ఉత్సాహంగా జరిపారు.

# భక్త కనకదాస జీవితం ఆదర్శ నీయం

## : జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నవంబర్ 8 (రిపబ్లిక్ న్యూస్)**
విజయవాడ తత్వజ్ఞానాన్ని పామరులకు సులభంగా అర్థ మయ్యేలా సంగీత సాహిత్య రూపంలో వ్యక్తీకరించిన ప్రముఖ తత్వవేత్త, సంగీతకారుడు, స్వరకర్త భక్త కనకదాస జీవితం నేటి తరానికిఆదర్శదాయకమని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ అన్నారు. భక్త కనకదాస 538వ జయంతి సందర్భంగా శనివారం కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరం లో జిల్లా వెనుకబడినతరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలో కలెక్టర్ డా.జి. లక్ష్మీశ, 20 సూత్రాల కార్యక్రమం చైర్మన్ లంకా దినకర్ పాల్గొని భక్త కనకదాస చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, "రామధ్యాన చరిత్ర, మోహన తరంగిణి వంటి రచనల ద్వారా కనకదాసప్రజల్లో ఆత్మసాక్షాత్కారం, సామాజిక సమానత్వం పట్ల చైతన్యం కలిగించారు. ఆయన జీవితం ప్రతి యువకుడికి ప్రేరణగా నిలవాలి" అన్నారు. 20 సూత్రాల పథకం చైర్మన్ లంకా దినకర్ మాట్లాడుతూ, "సమాజంలో కులవివక్ష నిర్మూలనకు కనకదాస రచనలు మార్గదర్శకంగా నిలుస్తాయి. ఆయన జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించిన ప్రభుత్వ నిర్ణయం అభినందనీయమైనది" అని అన్నారు.ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ.ఎం.లక్ష్మీనరసింహం, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి డి.లక్ష్మీదేవి, డివిజనల్ సంక్షేమ అధికారులు ఆర్. రవిప్రసాద రావు, పి.శ్రీనివాసరావు, వార్డెన్లు ఎం.రజని, విజయదుర్గ, మేరి జాన్సన్, సూపరింటెండెంట్ పి. రాజకుమారి తదితరులు పాల్గొన్నారు.

# రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం

## కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్







**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 8)**
జిల్లాలో రహదారి ప్రమాదాల నియంత్రణకు, ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపు ప్రధాన లక్ష్యంగా ప్రతి శనివారం రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్ ఐపియస్ , జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.వాహనదారులు రహదారి భద్రత నియమాలు కచ్చితంగా పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని వారు పేర్కొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఆయా పోలీస్‌స్టేషన్ పరిధులలో అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే బైక్‌దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం, ఓవర్‌స్పీడ్, ఓవర్‌లోడ్ మరియు డ్రంకెన్ డ్రైవ్‌లను నివారించడం ద్వారా ప్రమాదాలు తగ్గించవచ్చని వివరించారు.

# ఎంపీ కేశినేని శివనాథ్‌నుకలిసిన టాలీవుడ్ అగ్ర నిర్మాత సి. అశ్వినీదత్



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నవంబర్ 8 (రిపబ్లిక్ న్యూస్)**
వైజయంతీ మూవీస్ అధినేత, ప్రముఖ సినీ నిర్మాత చలసాని అశ్వినీదత్ శనివారం ఎంపీ కేశినేని శివనాథ్‌ను మర్యాదపూర్వకం గా కలిశారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్‌కి విచ్చేసిన నిర్మాత సి.అశ్వినీదత్‌కు ఎంపీ కేశినేని శివనాథ్ సాదర స్వాగతం పలికారు. ఎంపీ ఛాంబర్‌లో టిడిపి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు, కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్, మాజీ ఎమ్మెల్సీ మరియు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న లను కూడా నిర్మాత సి.అశ్వినీ దత్ కలిశారు. విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంపీ కేశినేని శివనాథ్ చేస్తున్న కృషిని అశ్వినీదత్ ప్రశంసించారు. ఏసీఏ అధ్యక్షుడిగా రాష్ట్రంలో క్రికెట్ రంగ అభివృద్ధికి ఆయన అందిస్తున్న సేవలు ప్రశంసనీయ మని పేర్కొన్నారు. అనంతరం వీరంతా కలిసి రాష్ట్ర రాజకీయ పరిణామాలు, సినీ పరిశ్రమ అభివృద్ధి కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఆత్మీయంగా చర్చించారు.

# సమసమాజ స్థాపనకు కనకదాస సేవలు ఆదర్శనీయం

## ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 8)**
జిల్లా పోలీసు కార్యాలయంలో భక్త కనకదాస జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమానికి ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ ముఖ్య అతిథిగా హాజరై, భక్త కనకదాస చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ
భక్త కనకదాస తన కీర్తనల ద్వారా సమాజంలో ఉన్న కుల



అసమానతలను ప్రశ్నించి, మానవత్వపు విలువలే శాశ్వతమని ప్రపంచానికి చాటి చెప్పారు. ఆయన స్ఫూర్తిని మనమందరం ఆచరణలో నిలబెట్టాలి, అని పేర్కొన్నారు.
అలాగే, పోలీసు శాఖ కూడా సమాజంలో ఎలాంటి వివక్ష లేకుండా, అట్టడుగు వర్గాలకు సత్వర న్యాయం అందించే దిశగా చిత్తశుద్ధితో పని చేయాలి" అని సిబ్బందికి పిలుపునిచ్చారు.
కార్యక్రమంలో ఆర్ఐ పోతల రాజు, ఆర్ఎస్సైలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# చకచకా రహదారుల విస్తరణ పనులు

**కిడ్స్ వరల్డ్-బుధవారపేట బ్రిడ్జి వరకు 25 మంది ఆస్తిదారుల అంగీకారం**

**స్వచ్ఛందంగా నగరాభివృద్ధికి తోడ్పాటు అందించాలి -కమిషనర్ పి. విశ్వనాథ్**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 8)**
నగరాభివృద్ధిలో భాగంగా ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించేందుకు రహదారుల విస్తరణ పనులను వేగవంతం చేసినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ తెలిపారు. దశాబ్దాలుగా నిలిచిపోయిన రహదారి విస్తరణలు ఇప్పుడు ప్రణాళికాబద్ధంగా అమలు అవుతున్నాయని చెప్పారు.
బళ్లారి చౌరస్తా వద్ద ట్రాఫిక్ నియంత్రణ కోసం ఆంజనేయస్వామి ఆలయం వెనుక బైపాస్ రహదారి నిర్మాణం పూర్తయిందని, గడియారం ఆసుపత్రి, బండిమెట్ట ప్రాంతాల్లో ఆక్రమణలను తొలగించడం జరిగిందని కమిషనర్ వివరించారు. అంబేద్కర్ సర్కిల్ నుండి పెద్ద మార్కెట్ వరకు రహదారి విస్తరణ ప్రక్రియ త్వరలో ప్రారంభమవుతుందని తెలిపారు.నందికొట్కూరు రోడ్డు విస్తరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, ముఖ్యంగా మెడికల్ కాలేజీ మలుపు వద్ద విస్తరణకు మార్గం సుగమం అయిందని విశ్వనాథ్ తెలిపారు. ఈ క్రమంలో మసీదు కమిటీ స్వచ్ఛందంగా దుకాణాలను తొలగించుకోవడం అభినందనీయమని ఆయన ప్రశంసించారు.కిడ్స్ వరల్డ్ నుండి బుధవారపేట బ్రిడ్జి వరకు రహదారి విస్తరణకు సంబంధించి మంత్రి టీజీ భరత్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో 25 మంది ఆస్తిదారులు పత్రాలు సమర్పించి అంగీకారం తెలిపారని కమిషనర్ తెలిపారు. మిగిలిన ఆస్తిదారులు కూడా త్వరితగతిన పట్టణ ప్రణాళిక అధికారులకు పత్రాలు అందించి నగరాభివృద్ధికి భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

# భక్త కనకదాసు సందేశాలు సమాజానికి ఆదర్శం

**కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 8)**భక్త కనకదాసు మార్గదర్శకాలు అందరికీ ఆదర్శమని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు తెలిపారు. భక్త కనకదాసు జయంతి సందర్భంగా గూడూరు మండల కేంద్రంలోని గూడూరు పట్టణంలో కనకదాసు చిత్రపటంతో నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు.ముందుగా బీరప్ప స్వామి దేవాలయంలో పూజలు చేసిన ఎంపీ నాగరాజు, అనంతరం అక్కడి నుంచి బస్టాండ్ సర్కిల్ వరకు నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన అన్నారు భక్త కనకదాసు సమాజంలో ఉన్న అన్యాయాలు, అసమానతలపై తన కీర్తనల ద్వారా గొప్ప సందేశాలను అందించి ప్రజలకు స్ఫూర్తినిచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్లు రామకృష్ణ, వెంకటరాముడు, జిల్లా గొర్రెల సహకార సంఘం చైర్మన్ శ్రీనివాసులు, కురువ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరణ



**ఎన్టీఆర్ జిల్లా గొల్లపూడి నవంబర్ 8 (రిపబ్లిక్ న్యూస్)**
శనివారం, విజయవాడలోని బ్రాహ్మణ కార్పొరేషన్ కార్యాలయంలో, చైర్మన్ బుచ్చి రాంప్రసాద్ చేతుల మీదుగా, ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించాను.ఈ అవకాశాన్ని నాకు మిగలించి నందుకు, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు కు, పార్టీ యువ నాయకులు నారా లోకేష్ కు, మా ప్రియ నాయకులు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి కు, ఉమ్మడి కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గౌరు వెంకట రెడ్డి కు, యువ నాయకులు గౌరు జనార్ధన రెడ్డి కు, మరియు మా చైర్మన్ బుచ్చి రాంప్రసాద్ కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# నారా లోకేష్ ను కలవకుండా సాకే హరి అరెస్టు



**అనంతపురం కళ్యాణదుర్గం, నవంబర్ 08,(రిపబ్లిక్ న్యూస్):**
ఎస్సీ,ఎస్టీలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని విద,ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ కలవడానికి వెళుతున్న సాకే హరిని దారి మధ్యలో సీఐ వెంకటరమణ పోలీస్ సిబ్బందితో పోలీస్ వాహనంలో సాకే హరితో పాటు సిపిఐ ఎం ఎల్ జిల్లా సెక్రెటరీ వేమన,బేడ బుడుగ జంగం జిల్లా అధ్యక్షులు శిరిశాల అంజి, ఎస్సీ,,ఎస్టీ జే ఏ సీ రామకృష్ణ, మధు,రాజులను అరెస్టు చేసి తీసుకెళ్లారు.మంత్రి నారా లోకేష్ వెళ్ళిపోయిన తర్వాత అరెస్టు చేసిన వారిని అనంతపురం పంపి వేశారు.ఈ సందర్బంగా సాకే హరి మాట్లాడుతూ..ప్రజా సమస్యలను ముఖ్యమంత్రి తనయుడు మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తామంటే పోలీసులతో అరెస్టులు చేయించడం భావ్యం కాదన్నారు. కూటమి ప్రభుత్వంలో అరెస్టు, అడ్డంకులు ఉండవని చెప్పిన మంత్రి లోకేష్ మాట తప్పారన్నారు.అధికార పార్టీ నాయుకులు కార్యకర్తలతో బొకే, శాలువ,గజ మాలలతో సత్కరించుకుంటారు.ప్రజా సమస్యలు చెప్పుకోవడానికి వచ్చే వారికి అవకాశం కల్పించాలన్నారు.మంత్రుల పర్యాటనలనకు ప్రజా ధనం ఖర్చు పెడుతూ పార్టీ కార్యక్రమాలాగ మారుస్తున్నారని ధ్వజమెత్తారు. ఇకనుంచైన ప్రజల సమస్యలు తెలుసుకొనేలా ప్రభుత్వ నాయుకులు చూడాలన్నారు.

# పథకాల స్ఫూర్తికి అనుగుణంగా అభివృద్ధి అడుగులు

- స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్యాల దిశగా ముందడుగు
-జాతీయ ఆరోగ్య మిషన్, జల్ జీవన్ మిషన్, అమృత్ ప్రణాళిక లపై దృష్టి
- ఆయుష్మాన్ భారత్- డా. ఎన్టీఆర్ వైద్య సేవల ద్వారా విస్తృత సేవలు




**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నవంబర్ 8 (రిపబ్లిక్ న్యూస్)**
ఎన్టీఆర్ జిల్లాలో పథకాల స్ఫూర్తిని పూర్తిగా అర్థం చేసుకుంటూ అభివృద్ధి దిశగా అడుగులు వేయడం అత్యవ సరమని 20 సూత్రాల కార్యక్ర మం ఛైర్మన్ లంకా దినకర్ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని ఏపీఎస్ రెడ్డి హాల్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశతో కలిసి వివిధ శాఖల అధికారులతో పలు పథకాల పురోగతిని పరిశీలించారు. జాతీయ ఆరోగ్య మిషన్ కింద జననీ సురక్షా యోజన, జననీ శిశు సంరక్ష కార్యక్రమం, ఆయుష్మాన్ భారత్ %–% ప్రధాని జన ఆరోగ్య యోజన, అలాగే జల్ జీవన్ మిషన్, అమృత్ పథకాలు, పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ వంటి కార్యక్రమాల అమలు పరిస్థితులపై సమీక్ష జరిగింది.
లంకా దినకర్ తెలిపారు: “జిల్లాలో 100 శాతం ప్రసవాలు ఆసుపత్రుల్లోనే జరుగు తున్నాయి. జననీ సురక్షా యోజన ద్వారా ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి గ్రామీణ ప్రాంతాల్లో 1,685 మంది, పట్టణాల్లో 924 మంది లబ్ధిదారులు ఉన్నారు. జననీ శిశు సంరక్ష కార్యక్రమం ద్వారా పౌష్టికాహారం, మందులు, వైద్య పరీక్షలు వంటి ఉచిత సేవలు అందుతున్నాయి.”
అలాగే ఆయన వెల్లడించారు, స్వర్ణాంధ్ర విజన్ ఏ2047 లక్ష్యాల సాధనలో భాగంగా నాణ్యమైన వైద్య సేవలపై ప్రభుత్వం దృష్టి సారిస్తోందని, మాతా%–%శిశు మరణాల రేటును తగ్గించడంపై ప్రత్యేక సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. ప్రధానమంత్రి నేషనల్ డయాల సిస్ కార్యక్రమం కింద జగ్గయ్యపేట, ఎ.కొండూరు, తిరువూరు కేంద్రాల్లో సేవలు అందుతున్నాయని, మొత్తం 20 కేంద్రాల ద్వారా జిల్లాలో ఈ సేవలు కొనసాగుతున్నాయని చెప్పారు. సమన్వయంతో సమష్టి కృషి అవసరం.
చిన్నారులు, గర్భిణీల్లో రక్తహీనత సమస్యలను నివారించేందుకు %×జణా%, వైద్య ఆరోగ్యం, విద్యా శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నా యని తెలిపారు. ఆయుష్మాన్ భారత్ %–% డా.ఎన్టీఆర్ వైద్య సేవ కింద ఏప్రిల్ 1 నుంచి ఇప్పటివరకు రూ.58 కోట్ల విలువైన సేవలు అందాయని తెలిపారు. 108, 104, 102 వాహనాల ద్వారా నిరంతర సేవలు అందుతున్నాయని, 108 వాహనాల స్పందన సమయాన్ని తగ్గించేందుకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. అమృత్, జల్ జీవన్ మిషన్ %–% భవిష్యత్ అవసరా లకు అనుగుణంగా జల్ జీవన్ మిషన్ కింద ప్రాజెక్టు వ్యయం రూ.500 కోట్ల నుండి 2,000 కోట్ల వరకు పెరిగిన నేపథ్యంలో అధికారులు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని సూచించారు. విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో అమృత్ 1.0 కింద రూ.100 కోట్లతో చేపట్టిన పనులు పూర్తికావొస్తున్నాయని తెలిపారు. భవిష్యత్ అవసరా లకు తగిన నీటి సరఫరా ప్రణాళికలు సిద్ధం చేయాలని, అలాగే పీఎం సూర్యఘర్ పథకం అమల్లో వేగం పెంచాలని సూచించారు.త్వరలో విద్యా శాఖపై ప్రత్యేక సమీక్ష నిర్వహిం చనున్నట్లు లంకా దినకర్ వెల్లడించారు. సమావేశంలో పాల్గొన్నవారు డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, సీపీవో వై.శ్రీలత, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, గ్రామీణ నీటి సరఫరా ఎస్ఈ ఎ.విద్యాసాగర్, వీఎంసీ అదనపు కమిషనర్ డా. డి.చంద్రశేఖర్, జిల్లా వ్యవసాయ అధికారి డీఎంఎఫ్ విజయ కుమారి, ఉద్యాన అధికారి పి.బాలాజీ కుమార్, డా. ఎన్టీఆర్ వైద్య సేవ సమన్వయ అధికారి డా. జె.సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తి, సమానత్వం, సేవా భావం బాటలో సాగుదాం

**కర్నూలు జిల్లా వైఎస్ఆర్సీపీ కార్యాలయంలో భక్త కనకదాస జయంతి వేడుకలు ఘనంగా నిర్వహణ**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 8)**
కర్నూలు జిల్లా వైఎస్ఆర్సీపీ పార్టీ కార్యాలయంలో భక్త కనకదాస 538వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించబడ్డాయి.
ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షులు మరియు కర్నూలు అసెంబ్లీ ఇంచార్జ్ ఎస్.వి. మోహన్ రెడ్డి, వైఎస్ఆర్సీపీ రాష్ట్ర మహిళా విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్.వి. విజయ మనోహరి, కోడుమూరు నియోజకవర్గ యూత్ వింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్, కార్పొరేటర్ సత్యనారాయణమ్మ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అనుబంధ విభాగాల అధ్యక్షులు మరియు కురువ సంఘాల నాయకులు పాల్గొన్నారు.
భక్త కనకదాస చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన నాయకులు, ఆయన జీవితం నుండి స్ఫూర్తి పొందాలని పిలుపునిచ్చారు.
భక్తి, సమానత్వం, సేవా భావం అనే విలువలను సమాజానికి చాటిన భక్త కనకదాస ఆలోచనలు నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు పేర్కొన్నారు.

# పలు శుభకార్యాల్లో జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)









**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నవంబర్ 8 (రిపబ్లిక్ న్యూస్)**
జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) శనివారం పలు గ్రామాలు, పట్టణాల్లో జరిగిన వివాహ మహోత్సవాల్లో పాల్గొని ప్రజలతో స్నేహపూర్వకంగా మమేకమయ్యారు. వత్సవాయి మండలం, మక్కపేట గ్రామానికి చెందిన కొల్లూరు మాధవరావు %–% ధనలక్ష్మి దంపతుల కుమార్తె వివాహ ప్రధాన మహోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించారు.
అదే గ్రామంలోని %చీఖ=% ఫంక్షన్ హాల్‌లో జరిగిన మెట్టెల పిచ్చయ్య %–% పద్మ దంపతుల కుమారుడు గోపికృష్ణ %–% త్రివేణి ల వివాహ వేడుకలో కూడా ఎమ్మెల్యే పాల్గొని, అక్షింతలు వేసి దీవించారు. జగ్గయ్యపేట పట్టణం కోదాడ రోడ్ వద్ద సత్య డిజిటల్స్ పై అంతస్తులో గల గ్రాండ్ వధూవర ఫంక్షన్ హాల్‌లో, బోయన శ్రీనివాసరావు కుమార్తె వివాహ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే, నూతన దంపతులకు ఆశీర్వచనాలు అందించారు. తదుపరి, జగ్గయ్యపేట మండలం బలుసుపాడు గ్రామంలోని లక్క నారాయణ (లేటు)%–%పిచ్చమ్మ దంపతుల కుమారుని వివాహ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే, అక్షింతలు వేసి దీవించి, కుటుంబ సభ్యులతో సంతోషాలు పంచుకున్నారు.ఈ సందర్భాలలో ఎమ్మెల్యే ను పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు సత్కరించారు.

# పోలీసుల తీరుపై కోర్టు అక్షింతలు

## వైఎస్ఆర్సీపీ నేతల తీవ్ర ఆగ్రహం

**సోషల్ మీడియా యాక్టివిస్ట్ భాస్కర్ రెడ్డిని కొట్టిన ఇద్దరు సీఐలు, ఒక ఎస్ఐకి షోకాజ్ నోటీసులు**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 8)**
వైఎస్ఆర్సీపీ సోషల్ మీడియా యాక్టివిస్ట్ భాస్కర్ రెడ్డిని విచారణ పేరుతో దారుణంగా కొట్టిన ఇద్దరు సీఐలు, ఒక ఎస్ఐపై కోర్టు అక్షింతలు వేసింది. బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించిన పోలీసులపై కోర్టు షోకాజ్ నోటీసులు జారీ చేసింది.
ఈ ఘటనపై వైఎస్ఆర్సీపీ నాయకత్వం తీవ్రంగా స్పందించింది. కర్నూలు జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు మరియు అసెంబ్లీ ఇంచార్జ్ ఎస్.వి. మోహన్ రెడ్డి శనివారం కర్నూలు పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.
ఆయన మాట్లాడుతూ ప్రజా స్వరాన్ని అణగదొక్కే ప్రయత్నాలను వైఎస్ఆర్సీపీ ఎప్పటికీ సహించదు. ప్రజాస్వామ్య దేశంలో పోలీసుల వలె వ్యవహరించాల్సిన వారు అణచివేత పద్ధతులకు పాల్పడటం దారుణం. ఈ ఘటనపై పూర్తి విచారణ జరిపి, నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి, అన్నారు.
మోహన్ రెడ్డి పేర్కొంటూ ప్రజల కోసం, న్యాయం కోసం, సమాజం కోసం వైఎస్ఆర్సీపీ ఎప్పుడూ ప్రజల పక్కనే ఉంటుంది. భాస్కర్ రెడ్డి వంటి యాక్టివిస్టులు ప్రజాస్వరం వినిపిస్తున్నారు. వారిపై దాడులు జరగడం ప్రజాస్వామ్యానికి మచ్చ అని అన్నారు.
పార్టీ నాయకులు పోలీసు వ్యవస్థలోని దౌర్జన్య ధోరణిని ప్రశ్నిస్తూ, ఈ ఘటనను రాష్ట్రవ్యాప్తంగా పార్టీ బలంగా తీసుకుంటుందని తెలిపారు.

# నవంబర్ 26న దేశవ్యాప్త నిరసనలు

### కార్మిక, రైతు ఐక్య పోరాటాలకు ఏఐటీయూసీ పిలుపు

### దేశానికి వెన్నుముక రైతన్న, సంపద సృష్టించే కార్మిక రంగాలను బలోపేతం చేద్దాం  రావులపల్లి రవీంద్రనాథ్

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 8)**
నవంబర్ 26న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న కార్మిక%-%రైతు వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ రాష్ట్ర రాజధానులు, జిల్లా కేంద్రాల్లో జరగనున్న దేశవ్యాప్త నిరసనలను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్ కార్మికులకు పిలుపునిచ్చారు. శనివారం సీఆర్ భవన్‌లో ఏఐటీయూసీ జిల్లా విస్తృత స్థాయి సమావేశం డిప్యూటీ జిల్లా కార్యదర్శి ఎం. కృష్ణయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రావులపల్లి రవీంద్రనాథ్ మాట్లాడుతూ స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న ఏకైక కార్మిక సంఘం ఏఐటీయూసీ. కార్మిక వర్గం తిరుగుబాటు చేస్తేనే పాలక వర్గం వెన్నులో వణుకు పుడుతుంది. అందుకే సంఘాలను బలోపేతం చేయాలి, అన్నారు.
కేంద్రంలోని మోదీ ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్లు తీసుకువచ్చిందని, దీంతో కార్మికుల హక్కులు బలహీనపడ్డాయని ఆయన విమర్శించారు. 3 నల్లచట్టాల ద్వారా రైతాంగం వెన్ను విరిచే విధానం అవలంబించిందని, కార్మిక%-%రైతు వర్గాల ఐక్య పోరాటాల ద్వారానే పరిష్కారం సాధ్యమని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా పురుషులతోపాటు మహిళలను రాత్రి పూట పనిచేయమని జీఓ ఇవ్వడం దుర్మార్గమని పేర్కొన్నారు. కార్మిక దోపిడీని ఏఐటీయూసీ సహించదు, అన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ గతంలో వామపక్షాలు పోరాడి సాధించిన ఫలితాలను గుర్తుచేస్తూ, అలాంటి కృషి ఫలితంగానే ప్రజా సంస్థలు నిలబడ్డాయి. ఇప్పుడు వాటిని ప్రైవేట్ చేతుల్లోకి అప్పగిస్తే కూర్చోము, అన్నారు. కార్మిక వర్గాల ఐక్య పోరాటాల ద్వారా మాత్రమే హక్కుల పరిరక్షణ సాధ్యమని, దేశవ్యాప్తంగా ఉద్యమాల రూపరేఖలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎన్. లెనిన్ బాబు మాట్లాడుతూ, రైతాంగం తరువాత దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక కార్మిక వర్గమేనని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఖండించారు. ఏఐటీయూసీ పోరాటాలకు సీపీఐ సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి జె. లలితమ్మ, రమేష్ బాబు, మనోహర్ మాణిక్యం, మక్బూల్, జిల్లా కార్యదర్శి ఎస్. మునెప్ప, నగర కార్యదర్శి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. సమావేశం ప్రారంభంలో సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి, ఇటీవల కర్నూలు సమీపంలో జరిగిన బస్సు ప్రమాదంలో మృతి చెందిన 19 మంది ప్రయాణికులు, చేవెళ్ల ఘటన మృతులు తదితరులకు రెండు నిమిషాల మౌనం పాటించి నివాళులు అర్పించారు.



## పెట్టుబడిదారి సమాజ విముక్తికై కార్మికులలో చైతన్యం కల్పించాలి : సిఐటియు

**పాణ్యం, ప్రతినిధి నవంబర్,08(ప్రజా రిపబ్లిక్ న్యూస్),**
కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గత 11 సంవత్సరాల కాలంలో పెట్టుబడిదారులకు కార్పొరేషన్ ఊడిగం చేస్తూ కార్మికులను నయా బానిసలుగా చేస్తూ ఉందని కార్మిక వర్గం చైతన్యమై పెట్టుబడిదారీ సమాజానికి ముగింపు పలకాలని కార్మిక రాజ్య స్థాపనకై ప్రతి ఒక్క కృషి చేయాలని సిఐటియు జిల్లా నాయకులు కె యమ్ డి గౌస్ అన్నారు. స్థానిక సిఐటియు కార్యాలయం నందు సిఐటియు మండల మహాసభ సిఐటియు మండల నాయకులు కే బాస్కర్ అధ్యక్షతన జరిగింది, ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకుడు మహమ్మద్ గౌస్ మాట్లాడుతూ గత 11 సంవత్సరాల కాలంలో కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పెట్టుబడిదారులకు కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేస్తూ కార్మికులకు బ్రిటిష్ కాలం నాటి నుండి ఉన్న 44 కార్మిక చట్టాలను కుదింపు చేసి నాలుగు సివిల్ కోడ్ లుగా చేసి కార్మికులను నయా బానిసలుగా చేయాలని పరిశ్రమల లో యాజమాన్యాలు చెప్పింది వినాలి ఇచ్చిందే తీసుకోవాలి సమ్మె చేసే హక్కు అడిగి హక్కు లేకుండా చేస్తుందని దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జూలైలో జరిగిన సమ్మెలో 30 కోట్ల మంది కార్మికుల పాల్గొని మోడీ ప్రభుత్వానికి హెచ్చరిక పంపడం జరిగిందని కార్మికుల జోలికి వస్తే సహించేది లేదన్న సంకేతాన్ని హెచ్చరికను



కార్మిక లు సమ్మె రూపంలో తెలియజేసినారని ప్రభుత్వం కార్మికుల కు సంబంధించిన వ్యతిరేక విధానాలను అవలంబించాలంటే భయపడే పరిస్థితిలో ఉందని అన్నారు అదేవిధంగా ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటు కన్నా వేగంగా చేసి ప్రజలకు ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా అందించాల్సిన సేవను దూరం చేయడం జరుగుతుందని అక్కడ పనిచేసే ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేకుండా పోతుందని ఇప్పటికే ప్రభుత్వ శాఖల్లో ఉన్న ఖాళీ పోస్టులను భర్తీ చేయడం లేదని స్కీం వర్కర్లకు కనీస వేతనం 22 వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యాలు కల్పించాలని ఆందోళనలు చేస్తున్న ప్రభుత్వం సమస్యలను పరిష్కారానికి చూపడం లేదని అన్నారు ఆంధ్రప్రదేశ్లో ఉన్న కూటమి ప్రభుత్వం ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దు చేస్తూ 13:15 పని విధానాన్ని అమలుకు అసెంబ్లీలో ప్రవేశపెట్టడం చాలా దుర్మార్గమని కార్మికులను రోబోలుగా పని చేయించుకుని వాళ్లను జీవితాలతో చెలగాటమాడేటువంటి విధానాలను అవలంబిస్తుందని ముఖ్యంగా పీఎం మోడీ ప్రభుత్వం ఏది చెప్తే దానికిడు బసవన్నలాగా తలుపుతున్న చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు అధికారం రాకముందుకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రజల సంక్షేమమే ద్యేయమని పలికిన మాటలు ఏమయ్యాయని అన్నారు. ప్రతి ఇంట్లో ఉన్న ఏ ఒక్క మహిళకు ఇబ్బందులు కలగకుండా ప్రతి ఒక్కరికి ప్రతినెలా 1500 రూపాయలు అందజేస్తామని చెప్పి నా హామీ ఏమైందని అదేవిధంగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ లో పనిచేసేటువంటి కార్మికులను రెగ్యులర్ చేస్తామని ఏమైందని 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న మాట ఏమైందని ప్రశ్నించారు ఇప్పటికే సూపర్ సెక్స్ అమలు చేశామని చెప్పుకుంటున్న చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఈ హామీలు సూపర్ సిక్స్ లోని కదా అని ప్రశ్నించారు ఎవరైనా హామీలు సూపర్ శిక్ష నెరవేరలేదని అడిగితే వారి పైన కేసులు పెట్టండి ప్రశ్నించే వారిపైన దుర్మార్గంగా అణచివేతకు గురి చేయడం జరుగుతుందని కూటమి ప్రభుత్వానికి రాబోయే కాలంలో పతనం తప్పదని గతంలో స్కీమర్కర్ల జోలికి వస్తే ఏ మేరకు అధికారానికి ఎన్ని సంవత్సరాలు దూరమయ్యాడో చంద్రబాబుకు బాగా తెలుసునని మళ్లీ స్కీమ్ వర్కర్లను విస్మరించేటువంటి ప్రయత్నం జరుగుతుందని గతాన్ని గుర్తు చేసుకుంటే భవిష్యత్తు ఉంటుందని లేకపోతే పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. అనంతరం సిఐటియు మండల కన్వీనింగ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది మండల కన్వీనర్ గా కే భాస్కర్ కమిటీ సభ్యులు గా నాగరాజు .వెంకటమ్మ సువార్తమ్మ . సుబ్బరత్నమ్మ పెద్దరాజు. బషీరు .శ్రీరాములు పది మందితో కమిటీ ఏర్పాటు చేయబడినది ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్లు .ఆశ వర్కర్లు. వివోఏలు. హమాలి .ఆటో కార్మికులు పాల్గొన్నారు

## ఘనంగా అమరవీరుల మాహ సభలు



**ఎమ్మిగనూరు, నవంబర్,08, (రిపబ్లిక్ న్యూస్):**
పట్టణంలో సిపిఐ ఎంఎల్ఏ చంద్ర పుల్లారెడ్డి పార్టీ ఆధ్వర్యంలో అమరవీరుల సభలు ఘనంగా జరిగాయి. శనివారం గోనెగండ్ల రోడ్డు కామ్రేడ్ రామన్న గౌడ్, కామ్రేడ్ హనుమంతన్న స్థూపాల దగ్గర అమరవీరుల సభ జరిగింది. అమరవీరులకు రెండు నిమిషాలు మౌనం పాటిస్తూ నివాళులు అర్పించారు. అయితే ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ బి ఏసేపు అధ్యక్షతన జరిగింది .ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు కూలి సంఘం రాష్ట్ర కార్యదర్శి కొలిమి ప్రసాద్, ఐఎఫ్టియురాష్ట్ర కార్యదర్శి కే నరసన్న, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి కే అనీఫ్ మాట్లాడుతూ భూమి బుక్తి విముక్తి కోసం పేద ప్రజల సంక్షేమం కోసం అనేక ఉద్యమాలు చేస్తూ అమరులైన సిపిఐ మాజీ ఎమ్మెల్యేకామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి ,నీలం రామచంద్రయ్య ,రామన్న గౌడ్ హనుమంతన్న, ఉరుకుందప్ప ,జేమ్స్ఎం మురుకుందప్ప లాంటి ఎందరో అమరులు కార్మికులు రైతులు కూలీల కోసం అనేక ఉద్యమాలు కొనసాగించి తుది శ్వాసవరకు పోరాడి అమరులైనారు మీరందరికి విప్లవ జోహార్ లు అర్పిస్తూ వారి ఆశయాలను ముందుకు కొనసాగించాలని ప్రజలు ప్రజాస్వామ్యవాదులు కోరడమైనది. ఈ కార్యక్రమంలో జయన్న ,హుసేని , సాంసోను, దావీదు, ఏనుగు బాలగ్రామము , పెసల్దిన్నె, దైవందీన్నే, మురవని,దొడిమేకల ,జాల్వాడి, కులుమాల, తదితర గ్రామాల నుంచి సభకు వచ్చి అమరుల మహాసభను జయప్రదం చేశారు.

## సూపరింటెండెంట్గా డాక్టర్ ఆదినగేశ్ బాధ్యతలు



**ఎమ్మిగనూరు, నవంబర్, 8,(రిపబ్లిక్ న్యూస్):**
ఎమ్మిగనూరు ప్రభుత్వ దవాఖాన కొత్త సూపరింటెండెంట్గా డాక్టర్ ఆదినగేశ్ శనివారం పదవీ బాధ్యతలు చేపట్టారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ... ఆస్పత్రి సేవల మెరుగుదల, రోగుల సంక్షేమం దిశగా పూర్తి నిబద్ధతతో పనిచేస్తానని తెలిపారు. చికిత్సా సౌకర్యాలు మరింత బలోపేతం చేసి ప్రతి రోగికి సమగ్ర వైద్య సేవలు అందేలా కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

## నూతన వధువుకు ఆశీర్వచ నాలు అందించిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 8 (రిపబ్లిక్ న్యూస్)** రాజమహేంద్రవరం జేఎన్ రోడ్‌లోని ఎస్.వి.ఫంక్షన్ హాల్‌లో శనివారం నాడు నందిగామ సబ్‌డివిజనల్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ అల్లు బాలగంగాధర్ తిలక్ కుమార్తె వివాహ వేడుక ఘనంగా జరిగింది. ఈ వేడుకకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నియోజకవర్గ కూటమి నేతలతో కలిసి హాజరయ్యారు. ఆమె నూతన వధువు జ్ఞాన ప్రసూనాను అక్షింతలు వేసి ఆశీర్వదిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. వివాహ వేదికలో సౌమ్య ను చూసిన అతిథులు హర్షం వ్యక్తం చేశారు.

## విజయవాడలో వైసీపీ నేతల నిరసన కార్యక్రమం
### -అంబేడ్కర్ విగ్రహాన్ని సందర్శిం చిన వైసీపీ నాయకులు



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ నవంబర్ 8 (రిపబ్లిక్ న్యూస్)**
విజయవాడ బందర్ రోడ్‌లోని స్వరాజ్య మైదానంలో డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహాన్ని వైసీపీ నేతలు సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం అంబేడ్కర్ స్మృతి వనాన్ని పరిశుభ్రం చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మాజీ శాసనసభ్యులు, నందిగామ నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ డాక్టర్ మొండితోక జగన్మోహనరావు పాల్గొన్నారు.
డాక్టర్ మొండితోక జగన్మోహన్ రావు వ్యాఖ్యలు: "ప్రజాస్వామ్య దేశానికి రాజ్యాంగం అందించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్. దేశంలో వన్నె తెచ్చిన విధంగా అంబేడ్కర్ విగ్రహాన్ని సీఎం జగన్ నెల కొల్పారు. జగన్‌పై ఉన్న కక్షతో అంబేడ్కర్‌పై చంద్రబాబు చూపుతున్న నిర్లక్ష్యంబాధాకరం. అంబేడ్కర్ స్మృతి వనాన్ని పరి శుభ్రంగా, ఆహ్లాదకరంగా ప్రజ లందరికీ అందుబాటులో ఉంచే చర్యలు ప్రభుత్వం వెంటనే తీసుకోవాలి," అని ఆయన అన్నారు.

## "ప్రజా ఉద్యమం" కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ



**అనంతపురం క్లాక్ టవర్, నవంబర్ 08,(రిపబ్లిక్ న్యూస్):**
వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు నగరంలో రెండవ రోడ్డులోని పార్టీ కార్యాలయంలో వై.యస్.ఆర్.సి.పి. జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి నేతృత్వంలో మెడికల్ కాలేజీల ప్రవేటీకరణకు వ్యతిరేకంగా ఈనెల 12న చేపట్టనున్న వై.యస్.ఆర్.సి.పి."ప్రజా ఉద్యమం" కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణలో ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా "ప్రజా ఉద్యమం" పోస్టర్ ను ఆవిష్కరించారు. అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రస్తుత కూటమి ప్రభుత్వం వైద్య విద్యను ప్రవేటు వ్యక్తుల చేతుల్లో ఉంచేందుకు చేస్తున్న ప్రయత్నాలను ఖండిస్తూ ఈ నెల 12 వ తేదీన వై.యస్.ఆర్.సి.పి. "ప్రజా ఉద్యమం" కార్యక్రమం చేపడుతున్నామని, దీనికి ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ డిప్యూటి మేయరు, కార్పోరేటర్లు, వై.యస్.ఆర్.సి.పి. సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అటవీ సంరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత - అటవీ అధికారులు




**బండి ఆత్మకూరు, నవంబర్ 8, (రిపబ్లిక్ న్యూస్): -** అడవులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని బండి ఆత్మకూర్ మండల అటవీ అధికారులు సూచించారు. అటవీ సంరక్షణ అవగాహన కార్యక్రమాల్లో భాగంగా శనివారం మండలంలోని నారపురెడ్డి కుంట,బరకాల కాలనీ గ్రామం, ఓంకారం నార్త్ బీట్ పరిధిలోని సింగవరం, ఎరుకల కాలనీ గ్రామాల్లో అటవీ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయా బిట్ల సెక్షన్ ఆఫీసర్లు కాశీం నాయక్, ఎం.నాగరాజు, ఓంకారం నార్త్ బీట్ అధికారిని హైమావతి,సౌత్ బిట్ అధికారి బి.వెంకట రమణలు ప్రజలకు అవగాహన కల్పించారు. అటవీ సెక్షన్లు, వన్యప్రాణుల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఎవరైనా ఎలాంటి అనుమతులు తీసుకోకుండా అక్రమంగా అడవిలోకి ప్రవేశిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే అడవిలో చెట్లు నరకడం, వన్యప్రాణులను వేటాడడం, అడవికి నిప్పు పెట్టడం వంటి చర్యలకు పాల్పడితే అలాంటి వారిపై కేసులు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరుగుతుందని హెచ్చరించారు. అడవిలో పశువులు కూడా మేపరాధన్నారు. అడవిలో క్రూర మృగాలు ఉన్నాయని వీటిని దృష్టిలో ఉంచుకొని ఎవరు అడవిలోనికి వెళ్లరాదన్నారు. ఇందుకు సంబంధించి అటవీ సమీప గ్రామాల్లో హెచ్చరికలు చేస్తూ పోస్టర్ల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా అనుమానాస్పద ప్రదేశాలలో అటవీ అధికారులు నాకబంది నిర్వహించి వాహనాలు తనిఖీ చేస్తున్నారు. వన్యప్రాణుల సంరక్షణ కోసం అటవీ శాఖకు ప్రజలు సహకారం అందించాలని వారు విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఆర్ కుంట ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ రాజేష్, ఫక్రుద్దీన్, ఆయా గ్రామాల ప్రజలు అటవీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయిలో సత్తా చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

### ఒకేషనల్ కోర్సులో అత్యున్నత ప్రతిభ కనబరుస్తున్న మోడల్ స్కూల్ విద్యార్థినీలు



**బండి ఆత్మకూరు, నవంబర్ 8, (రిపబ్లిక్ న్యూస్):-** స్థానిక మోడల్ స్కూల్లోని నలుగురు ఒకేషనల్ విద్యార్థినీలు జిల్లా స్థాయి నైపుణ్య పోటీల్లో సత్తా చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ సయ్యద్ అబ్దుల్ రాఫీ తెలిపారు. విద్యాశాఖ ఉన్నతాధికారులు విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు రెండు రోజుల క్రితం స్థానిక ప్రభాత్ కళాశాలలో జిల్లాస్థాయి నైపుణ్య పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో జిల్లాలోని పలు మోడల్ స్కూల్లకు చెందిన సుమారు 28 జట్లు ఒకేషనల్ కోర్స్ విద్యార్థులు పాల్గొన్నారు. హెూరా హెూరీగా సాగిన ఈపోటీల్లో బండి ఆత్మకూరు మోడల్ స్కూల్ విద్యార్థినీల జట్టు విజయం సాధించింది. ఇందులో ఒకేషనల్ విద్యార్థినీలు స్రవంతి, వందన, సాజిదా, రేణు శ్రీ లతో పాటు మరో ముగ్గురు విద్యార్థినీలు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచారు.అంతేకాకుండా త్వరలో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన శనివారం విద్యార్థినీలను అభినందిస్తూ మెమెంటో అందజేశారు. అలాగే విద్యార్థినీలు విజయం సాధించేందుకు విశేష కృషి చేసిన ఒకేషనల్ ఉపాధ్యాయురాలు భాగ్యను ప్రిన్సిపల్ అభినందించారు. కాగా రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలకు త్వరలో తేదీలు ప్రకటిస్తారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులతో పాటు ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్ కు ఎమ్మెల్యే దగ్గుపాటి కృతజ్ఞతలు

### ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యువల్ హామీ ఇవ్వడంపై హర్షం -కనకదాసు జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న దగ్గుపాటి





**అనంతపురం సాంస్కృతికం, నవంబర్ 08,(రిపబ్లిక్ న్యూస్):** ఆర్డిటి సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యువల్ కోసం కృషి చేసిన ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు. శనివారం కళ్యాణదుర్గం లో జరిగిన భక్త కనకదాసు జయంతి ఉత్సవంలో ఆయన మంత్రి నారా లోకేష్ తో పాటు సహచర ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు, టిడిపి నాయకులతో కలసి పాల్గొన్నారు. భక్త కనకదాసు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కురుబల ఆరాధ్య దైవం భక్త కనకదాసు కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. గొప్ప తత్వవేత్త, సంఘసంస్కర్త అయిన కనకదాసు జయంతి ఉత్సవాన్ని రాష్ట్ర పండుగగా నిర్వహించేలా మంత్రి నారా లోకేష్ చొరవ తీసుకున్నారన్నారు. మొదటి నుంచి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం బీసీల పక్షాన ఉంటుందన్నారు. కురుబలు ఆర్థికంగా సామాజికంగా ప్రాధాన్యత కల్పించారన్నారు. ముఖ్యంగా నారా లోకేష్ పాదయాత్రలో భక్త కనకదాసు జయంతి ఉత్సవాన్ని రాష్ట్ర పండుగ నిర్వహిస్తామని ఆరోజే హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాట ప్రకారం భక్త కనకదాసు రాష్ట్రస్థాయి జయంతి ఉత్సవాలలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. గుడికట్ల పూజారులకు గౌరవవేతనం ఇస్తామని చెప్పడంపై ఎమ్మెల్యే దగ్గుపాటి హర్షం వ్యక్తం చేశారు. అలాగే వారికి మరిన్ని హామీలు ఇచ్చారన్నారు. ఆర్డిటి సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యువల్ తీవ్రమైన సమస్యగా మారిన సమయంలో మంత్రి నారా లోకేష్ చొరవ తీసుకున్నారన్నారు. ఇప్పుడు ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యువల్ తో పాటు ఆ సంస్థకు మరింత ప్రోత్సాహం ఇస్తామని చెప్పడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం సేవ చేసేవారికి, పేదల పక్షాన నిలబడుతుందని చెప్పడానికి ఈ సంఘటన ఒక ఉదాహరణ అని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.

## భక్త కనకదాసు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన జిల్లా ఎస్పీ





**నంద్యాల క్రైం, నవంబర్ 8, (రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయం నందు భక్త కనకదాసు జయంతి వేడుకలు జిల్లా ఎస్పీ జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ ముందుగా భక్త కనకదాసు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ భక్త కనకదాసు గొప్ప భక్త కవి, సంగీతకారుడు, తత్వవేత్త. మొదట ఆయన యోధుడిగా పనిచేశారు. కానీ తరువాత భగవంతుని కృపతో భక్తిమార్గాన్ని స్వీకరించి హరిదాసు సంప్రదాయంలో శ్రేష్ఠ స్థానాన్ని పొందారు. ఆయన రచించిన కీర్తనలు, పాటలు, కథలు భక్తి, నీతి, వినయం, సమానత్వాన్ని బోధిస్తాయి. కులం కాదు, మనసు శుద్ధి గొప్పది. దైవభక్తి, వినయం, ప్రేమ – ఇవే నిజమైన ఆరాధన. భక్త కనకదాసు ఆలోచనలు, సాహిత్యం, భక్తి నేటికీ అన్ని తరాలకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. ఆయన అడుగుజాడల్లో మనం కూడా నడవాలని ఆకాంక్షిస్తున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి, ఇన్స్పెక్టర్లు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## ఏ దేశంలో ఉన్నా పుట్టిన ఊరును మరవద్దు

### విద్యార్థుల చదువుల కోసం సాయమందించండి -మీరు పరిశోధకులుగా రాణించడం చాలా సంతోషం

### వివిధ దేశాల్లో ఖ్యాతి చాటుతున్న ఆంధ్రప్రదేశ్ వాసులు - మేయర్ వసీం





**అనంతపురం కార్పొరేషన్, నవంబర్ 08,(రిపబ్లిక్ న్యూస్):** తెలుగువారు ఖండాంతరాల్లో కీర్తిని చాటుతున్నారని అనంతపురం మేయర్ మహమ్మద్ వసీం సలీం కొనియాడారు. శనివారం దక్షిణ కొరియాలోని యెంగ్నమ్ విశ్వవిద్యాలయంలో తెలుగువారు ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో మేయర్ వసీం సలీం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ కు వారంతా ఘనంగా స్వాగతం పలికారు. చిన్న వయసులోనే అనంతపురం నగరానికి మేయర్ కావడంపై అక్కడ ఉన్నటువంటి పరిశోధకులు, ప్రొఫెసర్లు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు, భారతదేశము నుంచి వచ్చినవారు ఎందరో ప్రొఫెసర్ల గాను, పరిశోధకులుగాను రాణిస్తున్నారంటే మన తెలుగువారి ప్రతిభ ఇందుకు నిదర్శనమన్నారు. ఏ దేశంలో ఉన్నా కూడా పుట్టిన ఊరును మరవకుండా అక్కడ ఉన్నటువంటి పేదలకు అంతో ఎంతో సాయం చేయాలన్నారు. ప్రధానంగా ఉన్న ఊరిలోని పేద విద్యార్థుల చదువుకు, వారి అభివృద్ధి కోసం సేవా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అనంతపురంలోని ఎస్కేయూ, జేఎన్టీయూల నుంచి కూడా జిల్లాలోని రైతు బిడ్డలు కూడా ఇక్కడకు ఫెలోషిప్స్ పై వచ్చి పరిశోధకులు గాను ప్రొఫెసర్ల గాను రాణించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రతిభకు పేదరికము, సరిహద్దులు అడ్డు ఉండవని మిమ్మల్ని చూస్తుంటే నాకు అర్థమవు తుందన్నారు. మనం ఎక్కడున్నా మన రాష్ట్రం గురించి రాష్ట్ర అభివృద్ధి గురించి ఆలోచించాలన్నారు. రాజకీయాలకు అతీతంగా రాష్ట్ర భవిష్యత్తు కోసం తమ వంతు సహకారాన్ని అందివ్వాలన్నారు. ప్రస్తుతం మన రాష్ట్రంలో జరుగుతున్న విషయాలు అన్నీ మీకు తెలుసునని పేద విద్యార్థులకు ఉపయోగపడే మెడికల్ కళాశాలను కూడా ప్రైవేటు కరణ చేయడంతో రాబోవు రోజుల్లో వైద్య విద్య పేద విద్యార్థులకు అందకుండా అయ్యే ప్రమాదము ఉందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హయాంలో 17 మెడికల్ కళాశాలను తీసుకొని వస్తే అందులో మొదటి విడతలో ఐదు మెడికల్ కళాశాలను పూర్తి చేయడంతో పాటు 750 మెడికల్ సీట్లు కూడా వచ్చాయన్నారు. రెండో విడతలో ఐదు మెడికల్ కళాశాలలో 80 శాతం వరకు పనులు పూర్తి చేశారన్నారు. మూడో విడతలో మంజూరు అయినటువంటి మెడికల్ కళాశాలలో 30 శాతం నుంచి 40 శాతం పనులు పూర్తి చేశారు. కొరియాలోని ఈ విశ్వవిద్యాలయానికి వచ్చిన వారిలో మీలో కూడా చాలామంది పేద విద్యార్థులు ఉంటారని మీరు కూడా ప్రభుత్వ కళాశాలలు ప్రభుత్వ విశ్వవిద్యాలయంలో చదివే ఇక్కడికి వచ్చారని గుర్తుంచుకోవాలన్నారు. విద్యార్థులకు,రాష్ట్ర భవిష్యత్తుకు వ్యతిరేకంగా చేపట్టే కార్యక్రమాలు ఏమైనా ప్రవాస భారతీయులు కూడా ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పేద విద్యార్థులకు నష్టం జరగకుండా ఉండడానికి ఎన్నారై తరఫున మీరు కూడా ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు రాష్ట్రాలకు చెందినటువంటి కొరియాలోని భారతీయుల ప్రతినిధిగా ప్రెసిడెంట్ మైదు ల్ ఇస్లాం, ఇండియన్స్ ఎన్జీవో అధ్యక్షుడు వాసుదేవ రెడ్డి, సాంసంగ్ రీజియన్ హెడ్ విశ్వనాథన్, ఇండియన్స్ ఎగ్జిక్యూటివ్ హెడ్ గణేష్ కొయ్యాడా పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్ల కు ట్రాఫిక్ సూచనలు

### - టౌన్ ట్రాఫిక్ ఎస్ఐ ఎర్రన్న



**ఎమ్మిగనూరు, నవంబర్, 8, (రిపబ్లిక్ న్యూస్):** ఎమ్మిగనూరు పట్టణం లో ఆటో డ్రైవర్లు కు అవేర్నెస్ కల్పించిన ట్రాఫిక్ ఎస్ఐ ఎర్రన్న మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు హెచ్చరిక చేయడమైనది ఆటో డ్రైవర్లకు లైసన్ మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ ఎవరైతే తాగి ఆటోనడిపిన యెడల ప్రాణాలు ముంచుకొస్తున్నాయి మీరు ఈ విషయాన్ని తూచ తప్పకుండా పాటించవలసినదిగా ఆటో డ్రైవర్లకు తెలియజేశారు లైసెన్ లేకుండా ఆటోలకు నెంబర్ ప్లేట్లు లేని ఆటోలకి జరిమానాలు విధించబడతాయని హెచ్చరిక చేయడమైనది డ్రంక్ అండ్ డ్రైవ్ లోఉన్నప్పుడు ఆటోలు నడపటం ప్రాణాలు కొనితేచ్చు కుంటారని ఎస్ ఐ ఎర్రన్న తెలియజేసారు అవేర్నెస్ ప్రోగ్రాంలో పోలీస్ సిబ్బంది ఆటో డ్రైవర్లు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పుష్కల్ అగ్రిటెక్ రిటైల్ అవుట్ లెట్ గొప్ప ప్రారంభోత్సవం

### ప్రారంభించిన సంస్థ సీఈఓ కె నరసింహారావు రాయలసీమలో ఏర్పాటు చేయడం సంతోషకరం

### నాణ్యత ప్రమాణాలతో రైతులకు అందుబాటు -రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు











**అనంతపురం వ్యవసాయం, నవంబర్ 08, (రిపబ్లిక్ న్యూస్):** వ్యవసాయ రంగంలో వినూత్న ఉత్పత్తులను కనుగొని ఆవిష్కరించడంలో శివశక్తి గ్రూప్ అఫ్ కంపెనీలు ముందు వరుసలో ఉంటాయి. అందులో భాగంగా వ్యవసాయ రంగం యొక్క వ్యవసాయ వనరులను అభివృద్ధి చేయడంలో

బయోటెక్ యొక్క ఒక వినూత్న స్ఫూర్తి. వాటిని అందిపుచ్చుకొని వ్యవసాయ రంగానికి 30 సంవత్సరాల పాటు తమ సుదీర్ఘ ప్రయాణాన్ని కొనసాగించింది. రైతులకు నాణ్యమైన రసాయన ఎరువులను అందించడంలో ఎక్కడ రాజీ పడకుండా కంపెనీ మార్గ నిర్దేశంలో 30 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణాన్ని రైతులు కోసం అవలంబించడంలో ఎంతో విశేష కృషి అభినందించదగ్గ విషయం. అందులో భాగంగా రాయలసీమలో అనంతపురం, పత్తికొండ ఒకేరోజు రెండు బ్రాంచ్ లను ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయం.

శివశక్తి గ్రూప్ అఫ్ కంపెనీలలో ఒకటైన పుష్కల్ ఆగ్రోటెక్ లిమిటెడ్ రిటైల్ అవుట్ లెట్ ను అనంతపురం నందు సీఈఓ. కె.నరసింహారావు ఘనంగా ప్రారంభించారు. శనివారం 14వ అవుట్ లెట్ ప్రారంభోత్సవంలో భాగంగా సీఈఓ కె నరసింహారావు ప్రత్యేక పూజలు నిర్వహించి శాస్త్రోక్తంగా పుష్కల్ అగ్రిటెక్ లిమిటెడ్ ను ఉదయం 10.30 గంటలకు గొప్ప ప్రారంభోత్సవం చేశారు. ముఖ్య అతిథులుగా అనంతపురం ఏ డి ఏ అల్తాఫ్ అలీ,బుక్కరాయసముద్రం ఏ ఓ.సామ్ సుందర్ రెడ్డి లు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె నరసింహారావు మాట్లాడుతూ శివశక్తి గ్రూప్ అఫ్ కంపెనీలలో గత 29 సంవత్సరాలలో నాణ్యమైన సేంద్రియ , జీవన ఎరువులు, ఆగ్రో కెమికల్స్ లాంటి అద్భుతమైన ఉత్పత్తులను రైతులకు అందిస్తూ వారి యొక్క పురోగతికి తోడ్పడుతుందన్నారు. ఆర్థిక అభివృద్ధికి ఎంతో కృషి చేస్తూ రైతన్నల మన్నలను పొందుతున్న ఏకైక సంస్థ శివశక్తి గ్రూప్ అని తెలిపారు. అనంతపురం నగరంలో పుష్కల్ ఆగ్రోటెక్ లిమిటెడ్ రిటైల్ అవుట్ లెట్ ను ప్రారంభించడం ముఖ్య ఉద్దేశం ఏమనగా ఈ ప్రాంత రైతులకు నూతన వ్యవసాయం పై ఎంతో శ్రద్ధ ఉందని కొత్త ప్రయోగాలకు ఇక్కడి రైతులు ముందు ఉంటారని తెలిపారు. ఈ ప్రాంత రైతులు చాల అభ్యుదయంగాను, నూతన టెక్నాలజీ అవలంభించుటలో ముందు ఉంటారని ఈ పరిసరాల గ్రామాలలో హార్టికల్చర్, అగ్రికల్చర్ బాగా అభివృద్ధి ఉందని అలాగే సంస్థ కూడా నూతన టెక్నాలజీ, నాణ్యమైన నూతన వ్యవసాయం ఉత్పత్తులను రైతులకు అందిస్తానమని శివశక్తి గ్రూప్ అఫ్ కంపెనీస్ సీ ఈ ఓ కె.నరసింహ రావు తెలియజేసారు.

**అధికారులతో పంటలకు నివారణ చర్యలను చేపడతాం**

ఈ సందర్భంగా పుష్కల్ అగ్రిటెక్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ కే శివ సాగర్ బాబు మాట్లాడుతూ పుష్కల్ ఆగ్రోటెక్ లిమిటెడ్ రిటైల్ అవుట్ లెట్ నందు నాణ్యమైన ఉత్పత్తులతో పాటు రైతులకు కావలసిన ఆగ్రో కెమికల్స్, సేంద్రియ,జీవన ఎరువులు అందించటమే తమ లక్ష్యమనితెలియజేశారు. అందులో భాగంగా రైతులకు కావలసిన పంటల విషయాలను, పంటలను ఆశించే చీడ పీడలను అరికట్టుటకు కావలసిన విషయాలను తెలిపేందుకు అవుట్ లెట్ నందు అధికారులను, రైతుల పంటలను క్షేత్ర స్థాయిలలో పరిశీలించి తగు నివారణ చర్యలను తెలిపేందుకు ఫీల్డ్ అధికారులను రైతులకు అందుబాటలో ఉంచుతామని జనరల్ మేనేజర్ కె.శివ సాగర్ బాబు తెలిపారు.

**పంటలపై అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తాం**

స్టోర్స్ ఏజీఎం సిహెచ్. రవీంద్రా శెట్టి, సీనియర్ ఆర్ ఎస్ ఎం. ఎం.జగదీష్ మాట్లాడుతూ శివశక్తి గ్రూప్ అఫ్ కంపెనీలలో నుండి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో పుష్కల్ ఆగ్రోటెక్ లిమిటెడ్ 14 వ రిటైల్ అవుట్ లెట్ ను అనంతపురంలో ఏర్పాటు చేయడం ఎంతో సంతోషకరమైన విషయమని తెలిపారు. పుస్కల్ అగ్రిటెక్ సిబ్బంది, రైతులు అందుబాటులో ఉందని, పంటలపై అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తారని స్టోర్స్ ఏజీఎం,ఆర్ ఎస్ ఎం. లు తెలిపారు పుష్కల్ ఆగ్రోటెక్ లిమిటెడ్ రిటైల్ అవుట్ లెట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్టోర్ మేనేజర్ ఏ. శ్రీనివాసులు,డిప్యూటీ జనరల్ మేనేజర్ జె. రాజేష్ కుమార్, అసిస్టెంట్ మేనేజర్ బి.కృష్ణ మూర్తి,
డి ఏ ఓ. ఎస్.కె. సైదులు, కంపెనీ సిబంది, రైతులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని వియజయవంతం చేశారు.

# నంద్యాలలో ఉభయ తెలుగు రాష్ట్రాల యూరాలజీ సదస్సు ప్రారంభం

**శని,ఆది వారాల లో రెండు రోజుల ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల వైద్య వైజ్ఞానిక సదస్సు. పాల్గొన్న 300 మంది యూరాలజీ వైద్యులు**

**సదస్సు ప్రారంభించిన విశ్రాంత ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విక్రమ సింహా రెడ్డి.**

**యూరాలజీ రంగంలో పెరగనున్న కృత్రిమ మేధ వినియోగం: డాక్టర్ చంద్ర మోహన్, దక్షిణ భారత యూరాలజీ వైద్యుల సంఘం కార్యదర్శి**

**చిన్న పట్టణాలలో కూడా యూరాలజీ వైద్య సేవలు: ఉభయ తెలుగు రాష్ట్రాల యూరాలజీ సంఘం అధ్యక్షులు డాక్టర్ జగదీశ్వర్.**

**వైద్యులు నూతన వైద్య విధానాలపై అవగాహన పెంచుకోవడం అవసరం: ఐ.ఎమ్.ఏ.రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ**











**నంద్యాల బ్యూరో, నవంబర్ 8,(రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల,కర్నూలు జిల్లాల యూరాలజీ సంఘాల సంయుక్త నిర్వహణ లో నంద్యాల లో శనివారం ప్రారంభమైన ఉభయ తెలుగు రాష్ట్రాల రెండు రోజుల జెనిటో యూరినరీ సర్జన్స్ సొసైటీ (జననేంద్రియ మూత్ర సంబంధిత శస్త్ర చికిత్స నిపుణుల సొసైటీ) రాష్ట్రస్థాయి సదస్సు.స్థానిక సౌజన్య కన్వెన్షన్ సెంటర్ లో శనివారం సాయంత్రం ఉభయ తెలుగు రాష్ట్రాల యూరాలజీ సంఘం అధ్యక్షులు డాక్టర్ జగదీశ్వర్ అధ్యక్షతన,కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్,నిర్వాహక కమిటీ చైర్మన్ డాక్టర్ సీతారామయ్య,నిర్వాహక కార్యదర్శి డాక్టర్ భార్గవ్ వర్ధన్ రెడ్డిల నిర్వహణ లో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో విశ్రాంత ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్, ఉభయ తెలుగు రాష్ట్రాలలో యూరాలజీ కి ఆద్యులు డాక్టర్ విక్రమ సింహ రెడ్డి,దక్షిణ భారత యూరాలజీ వైద్యుల సంఘం కార్యదర్శి డాక్టర్ చంద్ర మోహన్, ఐ.ఎమ్.ఏ.రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ అతిధులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సు ప్రారంభించారు.ముఖ్య అతిథి డాక్టర్ విక్రమసింహ రెడ్డి మాట్లాడుతూ యూరాలజీ విభాగంలో గత దశాబ్ద కాలంలో అధునాతన వైద్య విధానాలు,పరికరాలు అందుబాటులోకి వచ్చాయని తద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి అవకాశం వచ్చిందన్నారు.దక్షిణ భారత యూరాలజీ సంఘం కార్యదర్శి డాక్టర్ చంద్రమోహన్ మాట్లాడుతూ యూరాలజీలో కూడా కృత్రిమ మేధ వినియోగంతో అత్యంత క్లిష్టమైన శస్త్ర చికిత్సలు చేయడానికి ఆస్కారం ఏర్పడిందన్నారు.ఉభయ తెలుగు రాష్ట్రాల యూరాలజీ సంఘం అధ్యక్షులు డాక్టర్ జగదీశ్వర్ మాట్లాడుతూ గతంలో నగరాలకే పరిమితమైన యూరాలజీ వైద్యం నేడు చిన్న పట్టణాలలో కూడా అందుబాటులోకి రావడం హర్షనీయమన్నారు.డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ వైద్య సదస్సుల ద్వారా వైద్యులు వైద్యరంగంలో వస్తున్న నూతన విధానాలు, ఆధునిక మార్పులపై అవగాహన పెంచుకోవడం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం అందించడానికి ఉపయోగపడుతుందన్నారు.ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఆంధ్ర ప్రదేశ్ లో పేద ప్రజలకు యూరాలజీ సేవలు అందుతున్నాయని గుర్తు చేశారు.ఉభయ తెలుగు రాష్ట్రాల యూరాలజీ సంఘం( సోగస్) కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాలు ప్రత్యేక రాష్ట్రాలుగా కొనసాగుతున్నప్పటికీ యూరాలజీ సంఘం ఐక్యతతో కొనసాగుతూ వివిధ ప్రాంతాలలో ప్రాంతీయ, రాష్ట్రస్థాయి సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు.నిర్వాహక కమిటీ చైర్మన్ డాక్టర్ సీతారామయ్య మాట్లాడుతూ కర్నూలు, నంద్యాల జిల్లాల యూరాలజీ సంఘాల సంయుక్త నిర్వహణలో నంద్యాలలో సదస్సు నిర్వహించుకోవడం సంతోషకరమన్నారు.నిర్వాహక కమిటీ కార్యదర్శి డాక్టర్ భార్గవ్ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ తనతో పాటు డాక్టర్ జై బాబు రెడ్డి ,డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ దాసరి రమేష్ ,నంద్యాల వైద్యుల సంఘం సహకారంతో నంద్యాలలో మొట్టమొదటిసారిగా సూపర్ స్పెషాలిటీ రాష్ట్రస్థాయి ఉభయ రాష్ట్రాల సదస్సు నిర్వహించడం నంద్యాలకు గర్వకారణం అన్నారు.నంద్యాలలో యూరాలజీ విభాగంలో మూత్రపిండాలు, మూత్రాశయ,మూత్ర నాళ,జననేంద్రియ జబ్బులకు అత్యంత ఆధునిక వైద్య వసతులు ప్రజలకు అందుబాటులో ఉన్నాయన్నారు

ఈ సందర్భంగా డాక్టర్ విక్రమసింహారెడ్డి ,డాక్టర్ రాజేశ్వర్, డాక్టర్ రవి కృష్ణ, ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ పరిశీలకులుగా పాల్గొన్న డాక్టర్ పనిల్ కుమార్ లను నిర్వాహక కమిటీ ఘనంగా సత్కరించారు.

# మనుషులంతా ఒక్కటే అని చాటిన భక్త కనకదాసు

## కర్నూలు జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ నవంబర్ 8)** మనుషులలో కులాలు వేరు అయినా అందరూ సమానమే అని భక్త కనకదాసు చాటారని జిల్లా జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ అన్నారు.



శనివారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో భక్త కనకదాసు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, 16వ శతాబ్దంలోనే భక్త కనకదాసు సమతావాదిగా గుర్తింపు పొందారని తెలిపారు. ఆయన పాడిన, రచించిన కీర్తనలు భక్తి తత్త్వంతో పాటు సామాజిక సమానత్వానికి ప్రతీకలని వివరించారు.

ఆ కాలంలో చిన్న కులాల వారిని చిన్నచూపు చూసే పరిస్థితుల్లో భక్త కనకదాసు తన భక్తి గీతాలతో అందరి మనసులను గెలుచుకున్నారని, భగవంతుని దర్శనం సాధించిన మహాభక్తుడని అన్నారు. కులాలు వేరైనా మనుషులంతా ఒక్కటే అనే ఆయన సందేశాన్ని అందరూ ఆచరణలో పెట్టాలని సూచించారు. సమాజంలో ఎలా నడుచుకోవాలి, సమస్యలపట్ల ఎలా స్పందించాలి, భక్తి తత్త్వం వంటి అంశాలను ఆయన జీవితం ద్వారా నేర్చుకోవచ్చని చెప్పారు.

బీసీ వెల్ఫేర్ అధికారి ప్రసూన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. బీసీ వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తున్నదని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జాకీర్ హుస్సేన్, బెస్త కార్పొరేషన్ డైరెక్టర్లు మల్లికార్జున, భాస్కర్, కురువ సంఘం డైరెక్టర్ శ్రీనివాసులు, గొర్ల సంఘం చైర్మన్ శ్రీనివాసులు, శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ సుబ్బయ్య, కురువ సంఘం డైరెక్టర్ వెంకటరాముడు, జిల్లా కురువ సంఘం అధ్యక్షులు రంగస్వామి, మహిళా అధ్యక్షులు లీలమ్మ, పత్తికొండ శ్రీనివాసులు, శివనారాయణ, రవికుమార్, ధనుంజయుడు, రామచంద్రుడు, దుర్గన్న, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.



# కొత్తూరు సుబ్బరాయుడు దేవస్థానంలో అన్నదానం.



**నంద్యాల బ్యూరో, నవంబర్ 8,(రిపబ్లిక్ న్యూస్):**ఆది వారం కొత్తూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా నంద్యాల పట్టణం లోనీ %చీ+ూ% కాలనీ యువకులు ,దాతలు సంయుక్తంగా చేపట్టిన అన్న ప్రసాద వాహనాలకు దాతలు పూజలు నిర్వహించారు శని వారం సాయంత్రం....దాదాపు పది వేల మందికి టిఫిన్, బోజనాలు ను సర్వకుల సుబ్రమణ్యం స్వామి భక్తులకు ఉచితంగా కల్పించే సంప్రదాయం గత 5 ఏళ్ళనుంచి కొనసాగిస్తున్నారు... ఇంతవరకు 40 నుంచి 50 వేల మందికి టిఫిన్,బోజన ప్రసాద వసతిని కల్పించారని విశ్లేషకులు భావిస్తున్నారు...

**ఆలయ అధికారులు సహకారం అమోఘం**

గత5ఏళ్ళనుంచి ఈఓ రామకృష్ణ, ప్రభుత్వం నియమించిన కమిటీ సభ్యులు,ప్రధాన పూజారి కంపమళ్ళ సుబ్బ సత్యనారాయణ శర్మ తో పాటు ఆలయ అధికారులు సుబ్బారెడ్డి,నాగేశ్వర్ రావు,సిబ్బంది సహకారం భారీగా ఉందని అందుకే ఈ అన్నప్రసాద పంపిణీ విజయవంతంగా జరుగుతుందని నిర్వాహకులు అన్నారు.అన్నప్రసాద పంపిణీ కి %చీ+ూ% కాలనీ తో పాటు నంద్యాల పట్టణం లోనీ వివిధ ప్రాంతాలకు చెందిన వ్యాపారులు,వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు ,అధికారులు ఆర్ధికంగా, వస్తురూపం లో దానం చేయడం వల్లే ఏట బారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం జరుపుతున్నామని నిర్వాహకులు చెప్పారు...ఆదివారం జరిగే అన్న ప్రసాదం వేడుకకు హాజరై మమ్ములను ఆశీర్వదించాలని నిర్వాహకులు కోరారు...

# కోర్టు కానిస్టేబుల్ విధులపై సమీక్ష సమావేశం

**కోర్టు కానిస్టేబుల్‌ల విధులు, సీసీ నెంబర్ల,సమన్స్,వారెంట్ లు అమలు మొదలగు వాటిపై దిశ నిర్దేశం - జిల్లా ఎస్పీ సునీల్ షోరాన్**






**నంద్యాల క్రైం, నవంబర్ 8, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సునీల్ ఆద్వర్యంలో జిల్లా నేర ఘణాంకాల సేకరణ,విశ్లేషణ,నిర్వహణ,సంస్థ పోలీసు అధికారుల సమక్షంలో జిల్లాలోని కోర్టు కానిస్టేబుళ్లు, కోర్ట్ మానిటరింగ్ సిస్టం అధికార సిబ్బందితో స్థానిక పోలీస్ కన్ఫరెన్స్ హాల్ నందు పెండింగ్ కేసుల స్థితిగతులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా కోర్టు కానిస్టేబుల్‌ల విధులు, ముఖ్యమైన కేసులో అభియాగ పత్రాలు దాఖలు,సీసీ నెంబర్ల,సమన్స్,వారెంట్ లు అమలు,న్యాయస్థానాలకు హాజరు పై దిశ నిర్దేశాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కోర్టు కానిస్టేబుల్‌లు పోలీసు వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సమయపాలన, నిబద్ధతతో పనిచెయ్యాలన్నారు. ప్రతి కేసుకు సంబంధించిన పత్రాలు, సాక్ష్యాలు సమయానికి కోర్టులకు చేరేలా క్రమశిక్షణతో వ్యవహరించాలని సూచించారు.జిల్లాలోని ముఖ్యమైన కేసుల్లో అభియోగ పత్రాలు సమయానికి దాఖలు చేయడం అత్యంత ముఖ్యమని,సీసీ నంబర్ల పురోగతిపై కూడా నిరంతరం పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు.అలాగే కోర్టు సమన్స్,బెయిలబుల్ వారెంట్ల అమలు విషయంలో ఎటువంటి ఆలస్యం లేకుండా, కోర్టు ఆదేశాల ప్రకారం తక్షణ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సమన్స్, నాన్ బెయిలబుల్ వారెంట్లు పెండింగ్‌లో ఉన్న కేసులను ప్రాధాన్య క్రమంలో పరిష్కరించాలని, వాటి అమలుపై రిపోర్టులు సమర్పించాలని ఎస్పీ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ జీవన్ గంగనాథ్ బాబు, ఫింగర్ ప్రింట్ సబ్ ఇన్స్పెక్టర్ భరత్ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, కోర్టు లైసనింగ్ అధికారులు, కోర్ట్ కానిస్టేబుల్ పాల్గొన్నారు.

# కార్తీక వనసమారాధనోత్సవం భక్తి శ్రద్ధలతో నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా







**నంద్యాల బ్యూరో, నవంబర్ 8, (రిపబ్లిక్ న్యూస్):** ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రకృతి మాతను ఆరాధిస్తూ కార్తీక వనసమారాధనను ఘనంగా జరుపుకోవడం మన సాంప్రదాయ సంస్కృతిలో అంతర్భాగమని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. శనివారం నాడు డోన్ మండలం నగరవనంలో అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక వనసమారాధనోత్సవం భక్తి శ్రద్ధల మధ్య సాంప్రదాయబద్ధంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, డిఆర్ఓ రాము నాయక్, డోన్ ఆర్డీఓ నరసింహులు, ఆత్మకూరు ఆర్డీఓ శివనాగజ్యోతి, డిఎఫ్ఓ నాగమునేశ్వరి అన్ని శాఖల జిల్లాస్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.కార్యక్రమం ప్రారంభంలో జిల్లా కలెక్టర్, అధికారులు కలిసి నగరవనంలోని ఉసిరిక వృక్షానికి శోడోపచార పూజలు నిర్వహించారు. అనంతరం వనమహోత్సవం తరహాలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టి పర్యావరణ పరిరక్షణకు సంకల్పం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రకృతి మన జీవితానికి మూలమని... వనాలను ఆరాధించడం అంటే జీవన విలువలను కాపాడుకోవడమేనన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు అటవీశాఖ ఆధ్వర్యంలో ఈ పుణ్యమాసంలో కార్తీక వనసమారాధనను నగరవనంలో ఘనంగా నిర్వహించుకుంటున్నామన్నారు. ఇదే తరహాలో ప్రజలందరూ భక్తి భావంతో కార్తీక వనసమారాధనోత్సవం నిర్వహించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై చైతన్యం పెంపొందించడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలందరూ తమ గ్రామాల్లో వనమూల్యాలను కాపాడుతూ, ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్క నాటే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు.కార్యక్రమం సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ఆహుతులను ఆకట్టుకున్నారు. వనమిత్ర, గ్రీన్ ఇండియా వంటి పర్యావరణ సంకల్పాలను ప్రతిబింబించే పాటలు, నృత్యాలు వేదికను అలరించాయి. సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చిన బృందాలకు కలెక్టర్, జెసిలు మెమెంటోలు అందజేశారు. అనంతరం విచ్చేసిన ఆహుతులకు ఉసిరిక వృక్ష ప్రసాద వితరణ గావించారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు





**రాయికల్ పట్టణం, నవంబర్ 08,( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని గాంధీచౌక్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహించారు కేక్ కట్ చేసి కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు, హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం గోపి రాజారెడ్డి మరియు మ్యాకల రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి అభివృద్ధి కోసం %అఅ% అవిశ్రాంతంగా శ్రమించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉండడం హర్షనీయమని ఆయన రాష్ట్ర భవిష్యత్తు ప్రపంచంలోనే గొప్ప స్థాయిలో తీసుకురావడానికి అనేక సంక్షేమ పథకాలు చేపట్టారని వాటి వలన ప్రజల్లో అద్భుతమైన మార్పుతో పాటు సంక్షేమం సౌలభ్యం హక్కుల రక్షణ జరుగుతుందని ఆయన అన్నారు అనంతరం ప్రభుత్వ పథకాలు ఇందిరమ్మ ఇండ్లు ఉచిత బస్సు ప్రయాణం ఉచిత కరెంట్ బిల్లు తదితర ప్రభుత్వ పథకాల గురించి ప్రజల్లో అవగాహన ఉండాలని వారు సూచించారు

ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజరెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మ్యాకల రమేష్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్, పట్టణ సీనియర్ నాయకులు ఎద్దండి భూమారెడ్డి ,బాపురపు నరసయ్య,కటిపెల్లి రాంరెడ్డి, బత్తిని భూమయ్య, అత్తినేని గంగారెడ్డి,బొంగిని భూమగౌడ్ ,గడ్డం గంగిరెడ్డి, చింతలపెల్లి గంగారెడ్డి,

కాంగ్రెస్ నాయకులు కొయ్యేడి మహిపాల్ రెడ్డి ,నాగిరెడ్డి తిరుపతి ,రాజరెడ్డి, నాగేష్ కొమురయ్య,కసావేని రాజేష్, కట్ల నర్సయ్య,తలారి రాజేష్ ,కుశనపెల్లి అశోక్ ,ఏలేటి రాజేందర్,శ్రీకాంత్ ,ఏనుగంటి రవి ,మల్లయ్య,గుండేటి ఆనందం,రాజేందర్,కడకుంట్ల నరేష్,ఎల్లేష్,దువ్వాక రాజరెడ్డి,నాగుల మహేష్,ఆఫీజ్ ,బత్తిని నాగరాజు,రాకేష్ నాయక్ ,సాగర్,సంతోష్,పోతు శ్రీను, రాజీవ్,సందేల గణేష్,బొదాసు జలపతి , బొద్దుల శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# రాయికల్ ఆలూరు రంగంపేట రేచపెల్లి రోడ్లను మరమ్మత్తులు చేయండి

## ....... వీరాపూర్ ఆలూరు ప్రజల డిమాండ్

**రాయికల్ పట్టణం,నవంబర్ 08, ( రిపబ్లిక్ న్యూస్)**



జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఆలూరు నుండి అర్పెల్లి వరకు గల రోడ్డు పూర్తి చేడిపోయింది ఆలూరు నుండీ రంగపేట రేచపల్లి గ్రామాల మధ్య శిథిలావస్థకు చేరుకున్న రోడ్డు మరమ్మత్తు పనులు చేయాలని గ్రామస్తులు నాయకులకు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు గ్రామీణ ప్రాంతాల ను కలిపే లింక్ రోడ్డులో దాదాపు రెండు కిలోమీటర్ల మేర భారీ వర్షాల కారణంగా శిథిలావస్థకు చేరుకుంది .రోడ్డు సరిగా లేకపోవడంతో రాయికల్ మండలం నుండి ఆలూరు రంగపేట మీదుగా రేచపల్లి గ్రామానికి చేరడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు .గతంలో డాంబర్ రోడ్డు గా ఉన్న సమయంలో పలు గ్రామాలకు లింక్ రహదారి సౌకర్యం ఉండేది రోడ్డు పంచాయతీరాజ్ శాఖకు చెందిన ఈ రోడ్డు నాలుగు కిలోమీటర్ల మేర శిథిలావస్థకు చేరుకోవడంతో కంకర తేలి వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి ఈ రోడ్డు మరమ్మత్తు పనులు చేస్తే రాయికల్ మండలంలోని పలు గ్రామాలకు సారంగాపూర్ మండలంలోని వివిధ గ్రామాలకుమధ్య రవాణా సౌకర్యం మెరుగుపడుతుంది . కావున ఈ రోడ్డును మరమ్మతు చేయాలని ఆలూరు రంగపేట రేచపల్లి తాండాల గ్రామస్తులు శాసనసభ్యులు సంజయ్ కుమార్ కు మాజీ మంత్రి జీవన్ రెడ్డికి అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు ఇది ఇలా ఉండగా లింకు రోడ్డు ద్వారా రాయికల్ ఆలూరు రంగపేట సారంగాపురం లసిదేవ్పల్లె అర్పెల్లి గుల్లకోట కళ్యాణ కల్లెడ ధర్మపురి పోవడానికి రాయికల్ వాళ్లకు పది కిలోమీటర్ల రహదారి తక్కువ కాగలదు

# యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా జన్మదిన వేడుకలు



**రాయికల్ పట్టణం, నవంబర్ 08,( రిపబ్లిక్ న్యూస్)**



జగిత్యాల్ జిల్లాలోని రాయికల్ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి జన్మదిన సందర్భంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు మరియు మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది ఈకార్యక్రమంలో మండల్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జక్కుల సాగర్,గుమ్మడి సంతోష్, రాయికల్ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బత్తిని నాగరాజు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ బాపురపు రాజీవ్,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ బొదాసు జలపతి,జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కో ఆర్డినెటర్ బొద్దుల శివ నాయకులు ఏనుగంటి రవి,కుశనపెల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు

# అనాధలైన ఆడబిడ్డలకు ఆర్థిక సహాయం చేసిన చేవెళ్ళ నియోజకవర్గం వాసులు

## ఒక లక్షా ఇరవై వేల రూపాయలు మరియు నిత్యావసరసరకుల పంపిణీ





**యాలాల .నవంబర్ 8.(రిపబ్లిక్ న్యూస్)..** గత సోమవారం చేవెళ్ళ దగ్గర బస్సు దుర్ఘటన లో తల్లి దండ్రులను కోల్పోయి అనాధలైన అడబిడ్డలకు శనివారం ఆర్థిక సహాయం అందించిన చేవెళ్ళ వాసులు. శనివారం వికారాబాద్ జిల్లా యాలాల మండలం హాజీపూర్ గ్రామానికి చెందిన కుడుగుంట బందెప్ప లక్ష్మీ దంపతులు ఇద్దరూ చేవెళ్ళ దగ్గర జరిగిన బస్సు దుర్ఘటన లో ప్రాణాలు కోల్పోయారు. ఈ దుర్ఘటన వల్ల వారి కుమార్తెలు శివలీల, భవాని ఇద్దరూ అనాధలయ్యారు. దీంతో వారికి ఎటువంటి జీవనధారం లేదు. వారికి ప్రభుత్వం నుండి 5 లక్షలు, ఆర్టీసీ 2 లక్షల రూపాయల చెక్కుల రూపం లో ఆర్థిక సహాయం చేసింది. హాజీపూర్ గ్రామానికి చెందిన వీరు ఆనాధలుగా మారిన విషయం తెలుసుకుని చేవెళ్ళ నియోజకవర్గం వాసులు శనివారం హాజీపూర్ గ్రామానికి వచ్చి శివలీల, భవాని ఇద్దరికీ ఒక లక్షా ఇరవై వేల రూపాయలు ఆర్థిక సహాయం మరియు నిత్యావసర సరకులు వారికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇది చాలా బాధాకరమైన సంఘటన అని అన్నారు. ఆర్థిక సహాయం చేసిన వారిలో చేవెళ్ళ నియోజకవర్గం గొల్లపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, ఊరేళ్ళ మాజీ సర్పంచ్ జహంగీర్, నవీన్ గౌడ్, మహేష్ గౌడ్, విఘ్నేష్ గౌడ్ గ్రామస్తులు రవి, సురేష్ తదితరులు ఉన్నారు.

# చొప్పదండి జవహర్ నవోదయ విద్యాలయం పి.టి.సి మెంబర్ కాయితి శంకర్ ఎన్నిక


**రాయికల్ పట్టణం,నవంబర్ 08, ( రిపబ్లిక్ న్యూస్)**



జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణానికి చెందిన కాయితి శంకర్ ను జవహర్ నవోదయ విద్యాలయం పి.టి.సి.మెంబర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు కాయితి శంకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. చొప్పదండి నవోదయ విద్యాలయం లో పేరెంట్స్ టీచర్స్ జనరల్ బాడి సమావేశం ప్రిన్సిపాల్ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షన జరుగగా ఈ సమావేశంలో పేరెంట్స్ రాయికల్ పట్టణానికి చెందిన కాయితి శంకర్ ను పిసిసి మెంబర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తనపై నమ్మకంతో విద్యాలయ పి.టి.సి మెంబర్ గా ఎన్నుకున్నందుకు పేరెంట్స్ కు ప్రిన్సిపాల్ కు కృతజ్ఞతలు తెలిపారు విద్యాలయం అభివృద్ధి కోసం కృషిచేస్తానని కాయితి శంకర్ తెలిపారుఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన పేరెంట్స్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గిడ్డ ఆంజనేయస్వామిని దర్శించుకున్న వైసిపి ఇంచార్జ్

**ఎమ్మిగనూరు, నవంబర్, 8,(రిపబ్లిక్ న్యూస్):**



పెద్ద కడుబూరు మండలం తారాపురం గ్రామంలో వెలసి భక్తజనుల మనసులను ఆవహిస్తున్న శ్రీ శ్రీ శ్రీ గిడ్డ ఆంజనేయ స్వామి వారిని ఈ రోజు భక్తి స్ఫూర్తితో దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ ఎర్రకోట రాజీవ్ రెడ్డి గారు మరియు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీ ఎర్రకోట జగన్ మోహన్ రెడ్డి గారు సతీమణి శ్రీమతి నిరుపమా రెడ్డి గారితో కలిసి స్వామివారి ఆశీర్వచనాలు పొందారు. ఈ పవిత్ర సందర్భంలో ఆలయం నిండా ఘంటా నాదాలు మారుమ్రోగగా, భక్తుల హృదయాలలో ఆంజనేయ స్వామి కరుణా జ్యోతి పరవళ్లు తొక్కింది. ప్రజా సేవలో ఎల్లప్పుడూ అగ్రగాములైన ఎర్రకోట కుటుంబం, భక్తి పూర్వకంగా స్వామివారికి శిరసు వంచి, ప్రజల శ్రేయస్సు కోసం ఆశీర్వాదాలు కోరారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు మరియు గ్రామ ప్రజలు పాల్గొని భక్తి వాతావరణాన్ని మరింత వైభవంగా మలిచారు.

# మాజీ మున్సిపల్ చైర్మన్ బోగ శ్రావణి చేసిన ఆరోపణలు అర్ధరాహితము.

## జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

**రాయికల్ పట్టణం,నవంబర్ 08,( రిపబ్లిక్ న్యూస్)**



జగిత్యాల ప్రజా జీవితం లో బురద జల్లే ప్రయత్నం చేయడం పరిపాటిగా మారింది.నిరాధార ఆరోపణలు చేయటం మానుకోవాలి.73ఏండ్ల క్రితం జరిగిన విషయాన్ని 7 ఏండ్ల క్రితం ఎమ్మెల్యే అయిన నాపై మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రావణి గారు ఆరోపణలు అర్థరహితం ఆది వారి విజ్ఞతకే వదిలేస్తున్నా..జగిత్యాలలో నాకు అన్ని వర్గాల స్నేహితులు ఉన్నారు వ్యాపారవేత్తలు కూడా ఉన్నారు.ప్రభుత్వ ఆస్తుల అన్యాక్రాంతం కావడంలో నా మద్దతు ఎప్పటికీ ఉండదు. నాపై ఆరోపణలు చేసిన మాజీ మున్సిపల్ చైర్మన్ వివాద కాంప్లెక్స్ లో వ్యాపార ప్రారంబానీకి వెళ్లారు...

మాజీ మంత్రివర్యులు కూడా ఎంపీ ఎన్నికల ఓట్ల సందర్భంగా వ్యాపారవేత్త ఇంటికి వెళ్ళి అల్పాహారం చేశారు.నా పై అసత్య ఆరోపణలు తీవ్రంగా ఖండిస్తున్నా...ఆరోపణలు చేసే ముందు ఆలోచన చేయాలీ.చట్ట వ్యతిరేక విధానాలకు మద్దతు నాకు నా కుటుంబానికి అవసరం లేదు ఉండదు.నా జీవితం తెరచిన పుస్తకం జగిత్యాల ప్రజలందరికీ తెలుసుబురద జల్లే ప్రయత్నం చేయడం వల్లనే బురద కడుక్కోవడానికి ప్రజలకు అన్ని విషయాలు తెలియాలని ప్రెస్ మీట్ పెట్టడం జరిగిందిఏ విషయం లో నైనా మీడియా ప్రతినిధులకు వివరణ ఇస్తా అసత్య ప్రచారాలు,వార్తలు రాయవద్దని కోరుతున్న..అన్ని వేళలా ప్రింట్ ఎలక్ట్రానిక్ మిత్రులు అండగా ఉన్నారు.అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్ కింద బ్యాంక్ లోన్ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధులు సేకరించి జగిత్యాల కు అత్యధికంగా 50 కోట్లు నిధులు మంజూరు,ఆర్మూరు 18.70 కోట్లు, బోధన్ 18.70 కోట్లు నిజామాబాద్ కు 32 కోట్లు మంజూరు చేయటం జరిగింది..నేషనల్ హౌసింగ్ బ్యాంక్ ద్వారా రాష్ట్రాలకు అప్పు గా వచ్చింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 7 ఏండ్ల లో తిరిగి చెల్లించాల్సి ఉంటుంది.నేషనల్ హౌసింగ్ బ్యాంక్ ద్వారా రాష్ట్రం జగిత్యాల కు 50 కోట్లు,రాష్ట్ర ప్రభుత్వం నిధులు 12 కోట్లు మొత్తం గా 62.50 లక్షల కోట్లు,రాయికల్ పట్టణ అభివృద్ధి కి 15 కోట్లు మంజూరు చేయటం జరిగింది అన్నారు.కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేశారని చెప్పడం వారి అవగాహన లోపం.జగిత్యాల అభివృద్ధి కి అందరితోకలిసి పనిచేస్తా...ప్రజల డబ్బు ప్రజలకు అందించే విదంగా కృషి చేయటం ప్రజా ప్రతినిధులు బాధ్యతనిధులు తెస్తే ఓర్వలేకనేజగిత్యాల అభివృద్ధికి అడ్డం పడే ప్రయత్నం చేస్తున్నారు.

కేంద్రీయ విద్యాలయం..జగిత్యాల తిప్పన్న పెట్ బ్లాక్ స్పాట్ రోడ్డు, రోళ్ళవాగు పర్యావరణ అనుమతులు పరిష్కారం తదితరప్రతిపాదనలు ఎంపీ గారి దృష్టికి తీసుకెళ్లడం నా వంతు బాధ్యత..కేంద్ర రాష్ట్రాలు కలిసి పనిచేస్తే అభివృద్ధి సాధ్యం...రాజకీయాల్లో విలువలు ప్రదానం...నష్ట పరిహారం చెల్లించి యావర్ రోడ్డు విస్తరణ చేయటం నా ప్రధాన అతి ముఖ్యమైన లక్ష్యం...

జగిత్యాల ప్రజలు చైతన్య వంతులు వారికి అన్ని తెలుసునని అన్నారు.138 సర్వే నంబర్ భూమిలో ఉన్న కృష్ణ పెట్రోల్ బంక్,బాలకృష్ణ బార్ స్వాగత్ బార్ లు ఇతర వ్యాపార సముదాయాలు జగిత్యాల మున్సిపల్ భూమికి సంబంధించి చట్ట విరుద్ధం గా ఉన్నట్లయితే అట్టి సముదాయాల పై తగుచర్యలు తీసుకోవాలని

జిల్లా కలెక్టర్ గారిని కోరాను

ఈ కార్యక్రమంలో నాయకులు గోలి శ్రీనివాస్ బాలే శంకర్ క్యాదసు నాగయ్యా చెట్పల్లి సుధాకర్ ముస్కు నారాయణ రెడ్డి కుసరి అనిల్ దుమాల రాజ్ కుమార్ బద్దం జగన్ పంబల రాము శ్రీనివాస్ తిరుమలయ్య బోడ్ల జగదీష్ అహమ్మద్ కోరే గంగమల్లు రామ్మోహన్ రావు గుర్రం రాము క్యాదసు నవీన్ కూతురు శేఖర్ అరుముల్ల పవన్ దాసరి ప్రవీణ్ పోతునుక మహేష్ లవంగ రాజేందర్ రామకృష్ణ రెడ్డి శరత్ రావు రంగు మహేష్ శ్రీరామ్ భిక్షపతి ప్రవీణ్ రావు గౌస్ వంశీబాబు గంగాధర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన 11 వ జోనల్ మీట్

**మెదక్ జిల్లా ప్రతినిధి నవంబర్ 8( రిపబ్లిక్ న్యూస్)**



గత మూడు రోజులుగా మెదక్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ మరియు కళాశాలలో జరుగుతున్న రాజన్న సిరిసిల్ల జోనల్ స్థాయి గేమ్స్ ముగింపు కార్యక్రమానికి మెదక్ %DSP% శ్రీ ప్రసన్న కుమార్ గారు ముఖ్య అతిథి గా హాజరయ్యారు,గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులను అందచేశారు,

ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ప్రిన్సిపాల్ లు పద్మావతి, సత్యవతి,అనురాధ, సంధ్యారాణి,వర్గల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్,ఉపాధ్యాయులు,వివిధ స్కూల్ ల %pet,pd% మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కోరుట్ల సెల్ పాయింట్ అసోసియేషన్ కార్యవర్గం ఏకగ్రీవం



**కోరుట్ల టౌన్, నవంబర్ 08 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల సెల్ పాయింట్ అసోసియేషన్ ఎన్నికలు శనివారం ఏకగ్రీవంగా జరిగాయి. కోరుట్ల సెల్ పాయింట్ అసోసియేషన్ అధ్యక్షుడిగా అడ్డగట్ల సురేష్, ఉపాధ్యక్షునిగా అబ్రా హుస్సేన్, ప్రధాన కార్యదర్శిగా గుండా రమేష్, కోశాధికారిగా గాజుల మధు, సహాయ కార్యదర్శిగా అఫ్జల్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి అసోసియేషన్ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఆటో డ్రైవర్ మృతి



**కోరుట్ల, నవంబర్ 08 (రిపబ్లిక్ న్యూస్)** భీమారం మండల పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ ఆటో డ్రైవర్ దుర్మరణం చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్న అనుమల్ల గంగాధర్ (55) నవంబర్ 04,వ తేదీ సాయంత్రం 6.30 గంటల సమయంలో భీమారం నుండి కొండాపూర్ వైపు ప్రయాణిస్తున్నాడు. ఈ క్రమంలో ఎదురుగా వస్తున్న ట్రాక్టర్‌ను దాని డ్రైవర్ రంగు శ్రీనివాస్ అతివేగంగా, అజాగ్రత్తగా నడపడంతో ఆటోను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో గంగాధర్ తీవ్రంగా గాయపడగా, కరీంనగర్‌లోని ప్రతిమ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అయితే తుంటి భాగంలో తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి 9 గంటల సమయంలో గంగాధర్ మృతి చెందాడు. గంగాధర్ మృతితో కొండాపూర్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబానికి పెద్దదిక్కు కోల్పోవడంతో భార్య మమత, కుమారుడు, కుమార్తె తీవ్ర విషాదంలో మునిగిపోయారు. గ్రామస్తులు కన్నీరుమున్నీరుగా సంతాపం తెలిపారు. ఈ ఘటనపై మృతుని భార్య మమత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు మేడిపల్లి ఎస్ఐ ఎం.శ్రీధర్ రెడ్డి తెలిపారు.

## దుబాయ్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**కోరుట్ల టౌన్, నవంబర్ 08 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ల ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణ 09,వ వార్డు ఇంచార్జి వీరబత్తిని దశరథం నాయకత్వంలో శనివారం దుబాయ్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల పట్టణ 09,వ వార్డుఇంచార్జి వీరబత్తిని దశరథం తెలంగాణ రాష్ట్రంలో విజయవంతంగా ప్రజాపాలన కొనసాగిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుడవేణి సాగర్, కనక రాజేష్, కనక రాజకుమార్, పెరుగు కుమార్, పోతగంటి నరేశ్, ప్రవీణ్ కాడే, అఖిల్, గీజ నరేష్ అనంత స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో 1,150 లాయర్ల కుటుంబాలకు రూ. 4 లక్షల చొప్పున సాయం

**నవంబర్ 08,(రిపబ్లిక్ న్యూస్):**
ఏపీ ప్రభుత్వం మరణించిన న్యాయవాదుల కుటుంబాలకు అండగా నిలుస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా మృతి చెందిన 1,150 మంది న్యాయవాదుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించేందుకు రూ. 46 కోట్లను విడుదల చేసింది. ప్రతి కుటుంబానికి రూ. 4 లక్షల చొప్పున ఈ సాయం అందనుంది. ఈ మేరకు అర్హులైన న్యాయవాదుల జాబితాను ఖరారు చేస్తూ ప్రభుత్వం రెండు వేర్వేరు జీవోలను జారీ చేసింది. "ఏపీ అడ్వకేట్స్ వెల్ఫేర్ ఫండ్ మ్యాచింగ్ గ్రాంట్" కింద ఈ నిధులను విడుదల చేస్తున్నట్లు ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. మరణించిన న్యాయవాదికి సంబంధించిన నామినీకి ఈ ఆర్థిక సహాయాన్ని అందించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ నిధుల పంపిణీకి సంబంధించి తదుపరి చర్యలు తీసుకోవాలని ఏపీ బార్ కౌన్సిల్ కార్యదర్శిని ప్రభుత్వం ఆదేశించింది. న్యాయశాఖ కార్యదర్శి గొట్టపు ప్రతిభా దేవి ఈ ఉత్తర్వులను జారీ చేశారు. వృత్తిలో కొనసాగుతూ దురదృష్టవశాత్తు మరణించిన న్యాయవాదుల కుటుంబాలను ఆదుకోవాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ ఆర్థిక సాయం ఆ కుటుంబాలకు కొంత ఊరట కలిగిస్తుందని భావిస్తున్నారు.

## వెంగళపల్లి గ్రామస్తుల వనభోజనం



**చౌడేపల్లి ప్రతినిధి నవంబర్ 08 రిపబ్లిక్ న్యూస్**



మండలంలోని వెంగళపల్లి గ్రామస్తులు శనివారం గ్రామ సమీపంలోని మణుకురు గుట్ట మామిడి వనములో కార్తీక వనభోజన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంగళపల్లి విద్యార్థులు, యువకులు ఆటల పాటలతో ఉత్సాహంగా సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సందర్భంగా హార్ట్ ఫుల్ నెస్ రామచంద్ర మిషన్ ట్రైనర్స్ చిలకపాటి శివశంకర్, మురళీధర్ రెడ్డి, డాక్టర్ మానస, గ్రామస్తులకు ధ్యానం, రిలాక్సేషన్ నేర్పించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య అధికారి డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ మార్గం ఏదైనా గమ్యం ఒకటేనని, ధ్యానం చేయడంవల్ల మానసిక శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందని అన్నారు. వెంగళపల్లి గ్రామస్తులు వనభోజనం చేయడం చాలా ఆనందకరమన్నారు ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహించాలన్నారు ఈ కార్యక్రమంలో పి శ్రీనివాసులు, పి చంద్రశేఖర్, రామకృష్ణ, యశోద, ఊటూరు చెంగల్రాయప్ప, వెంకటేష్ వాలంటీర్స్ శ్రీరాములు, నారాయణ రెడ్డి, వెంగళపల్లి పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్లు అరెస్ట్

### ,రూ.18,340లు స్వాధీనం

### -పోలీసులను చూసి పరారైన ఇద్దరు ఉద్యోగులు

### - పరారీలో వీఆర్వో, పోస్టుమ్యాన్



**పుంగనూరు ప్రతినిధి నవంబర్ 08 రిపబ్లిక్ న్యూస్**
ప్రభుత్వ ఉద్యోగులుగా ఉంటు , పేకాట ఆడుతూ పోలీసులను చూసి ముగ్గురు పరారీ కాగా, అందులో ఇద్దరు ఉద్యోగులు కావడం గమనార్హం. మరో ముగ్గురిని పోలీసులు పట్టుకుని వారి వద్ద నుంచి రూ.18,340లు స్వాధీనం చేసుకున్న సంఘటన శనివారం జరిగింది. ఎస్ఐ హరిప్రసాద్ తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. పలమనేరు డిఎస్పీ ప్రభాకర్, సీఐ సుబ్బరాయుడు ల ఆదేశాల మేరకు చదళ్ల గ్రామ సమీపంలో పేకాట రాయుళ్లపై దాడి జరిపామన్నారు. ఈ దాడిలో ఆరు మందిలో ముగ్గురిని పట్టుకున్నామన్నారు. మరో ముగ్గురు పోస్టుమ్యాన్ వెంకట్రమణ, నాగేశ్వర్‌రెడ్డి వీఆర్వో, చౌడేపల్లె, మౌలాలి అనే మరో వ్యక్తి పరారైయ్యారని తెలిపారు. వీరిపై కేసులు నమోదు చేసి , దర్యాప్తు చేస్తున్నామన్నారు. పేకాట ఆడుతున్న ఉద్యోగులపై సంబంధిత అధికారులకు నివేదికలు పంపుతామన్నారు.

## జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు రబ్బానికి సన్మానం



**పుంగనూరు ప్రతినిధి నవంబర్ 08 రిపబ్లిక్ న్యూస్**
పుంగనూరు మండలంలోని ఇస్లాంనగర్‌లో ఉర్దూ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న వి.రబ్బానికి జాతీయ ఉత్తమ ఉర్దూ ఉపాధ్యాయుడుగా అవార్డు రావడంతో ఆయనను సన్మానించారు. శనివారం వైఎస్సార్‌సిపి సీమ జిల్లాల మైనార్టీ సెల కన్వీనర్ ఫకృద్ధిన్‌షరీఫ్, మసీదు పెద్దలు జాఫర్, మహబూబ్‌బాషాతో పాటు ముస్లిం యువకులు కలసి రబ్బానిని సన్మానించి, ఆయన ఉర్దూబాషాభివృద్ధికి చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు జావీద్, ఇర్ఫాన్, జవహార్, ముజీబ్, ఇమ్రాన్, బషీర్, ఖమ్రూ, ఇంతియాజ్, అఫ్సర్, అయూబ్, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

## కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో కార్తీక శనివారం పూజలు



**చౌడేపల్లి ప్రతినిధి నవంబర్ 08 రిపబ్లిక్ న్యూస్**
మండలంలోని చిన్న కొండ మర్రి సమీపంలో గల విశాలాక్షి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో కార్తీక శనివారం విశేష పూజలు నిర్వహించారు. ఉదయాన్నే ఆలయ ప్రధాన అర్చకులు వేద పండితులు ఆధ్వర్యంలో అభిషేక ప్రియుడు శివునికి విశేష అభిషేకము పంచామృతాభిషేకము నారికేలాభిషేకము వంటి అభిషేకాలు కన్నుల పండుగల నిర్వహించారు. అనంతరం విశేష అలంకరణ గావించారు వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు ఆలయ నిర్మాణకర్త మనోహర్ ఆధ్వర్యంలో భక్తులకు పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు.

## 9న కంటి వైద్యశిబిరం



**పుంగనూరు ప్రతినిధి నవంబర్ 08 రిపబ్లిక్ న్యూస్**
పుంగనూరు పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం కంటి వైద్యశిబిరం బిఎంఎస్ క్లబ్‌లో నిర్వహిస్తున్నట్లు క్లబ్ ప్రాజెక్టు మేనేజర్ డాక్టర్ శివ తెలిపారు. శనివారం ఆయన ప్రకటన విడుదల చేశారు. ఈ శిబిరంలో ఈహెచ్‌ఎస్ సౌకర్యాన్ని ఉద్యోగులకు కల్పిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా అర్హులైన వారికి చికిత్సలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కంటి జబ్బులు కలిగిన వారు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం లోపు చికిత్సలు చేసుకోవాలని కోరారు.

## చెరువులోకి బోల్తాకొట్టిన ఆటో



**పుంగనూరు ప్రతినిధి నవంబర్ 08 రిపబ్లిక్ న్యూస్**
పుంగనూరు పట్టణంలోని పుంగమ్మ చెరువు కట్టపై ఆటోను డ్రైవర్ నిలిపి టిఫన్‌కు వెళ్లగా , ఆటో ఒక్కసారిగా దూసుకెళ్లి చెరువులో బోల్తాకొట్టిన సంఘటన శనివారం జరిగింది. ప్రయాణికులను తరలించే ఆటో డ్రైవర్ కట్టపైన ప్రయాణికులను తీసుకెళ్లాల్సి ఉంది. టిఫన్ చేసుకుని ప్రయాణికులను ఎక్కించాలనుకుని ఆటోను చెరువు కట్టపై ఆపాడు. ఆప్రాంతం పల్లంగా ఉండటంతో ఒక్కసారిగా ఆటో అదుపుతప్పి దూసుకెళ్లి చెరువులో బోల్తా కొట్టింది. ప్రయాణికులు ఎవరు లేకపోవడం అదృష్టం.

## 12న కాన్సర్ నిర్ధారణ పరీక్షలు



**పుంగనూరు ప్రతినిధి నవంబర్ 08 రిపబ్లిక్ న్యూస్**
పుంగనూరు పట్టణంలోని రోటరీక్లబ్, స్వీమ్స్ ఆసుపత్రి వారి సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 12న క్యాన్సర్ నిర్ధారణ శిబిరం నిర్వహిస్తున్నట్లు రోటరీక్లబ్ ప్రతినిధి డాక్టర్ శరణ్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ పింక్‌బస్సు ఉదయం 9 గంటలకు స్థానిక బిఎంఎస్‌క్లబ్‌కు చేరుకుంటుందని, సాయంత్రం 3 గంటల వరకు పరీక్షలు నిర్వహించి, తగు సలహాలు, సూచనలు ఇవ్వడం జరుగుతుందన్నారు. శిబిరానికి హాజరైయ్యే వారు ఆధార్‌కార్డు తీసుకురావాలని ఆయన కోరారు.

## దళితుల సమస్యల పరిష్కారానికి పోరాటమే మార్గం



**పుంగనూరు ప్రతినిధి నవంబర్ 08 రిపబ్లిక్ న్యూస్**
రాష్ట్రంలోని దళితుల సమస్యలు పరిష్కరించుకునేందుకు పోరాటేలా ఉత్తమమైన మార్గాలు అని రాష్ట్ర దళిత సంక్షేమ సేవా సంఘ అధ్యక్షుడు శంకరప్ప తెలిపారు. శనివారం పట్టణంలో దళిత నేతలు, పిటిఎం శివప్రసాద్ ఆధ్వర్యంలో అంబేద్కర్ సేన ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. శంకరప్ప మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో దళితుల సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. మానటరింగ్ కమిటి సమావేశాలు నామమాత్రంగా జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం పోరాటం చేయడానికి బహుజనులు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో దళిత నేతలు ఉలగనాథన్, గణపతి, రాజ, రెడ్డెప్ప, కుమార్, సుబ్రమణ్యం, రామయ్య, గంగరాజు, గంగులప్ప, మార్లపల్లి సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల పబ్లిక్ స్కూల్ ఆధ్వర్యంలో తల్లిదండ్రులకు అవగాహన సదస్సు

### హాజరైన ప్రముఖ సైకాలజిస్ట్ అద్దిగ శ్రీనివాస్








**కోరుట్ల టౌన్, నవంబర్ 08 (రిపబ్లిక్ న్యూస్)** కోరుట్ల పట్టణంలోని కోరుట్ల పబ్లిక్ స్కూల్ (కెపిఎస్) ఆధ్వర్యంలో శనివారం స్థానిక కటుకం సంఘయ్య ఫంక్షన్ హాల్ లో పేరెంట్ ఒరియంటేషన్ సెషన్ ప్రముఖ సైకాలజిస్ట్ అద్దిగ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 200 మందికి పైగా తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సెషన్‌లో తల్లిదండ్రులు తమ పిల్లల విద్యా, సమగ్ర అభివృద్ధిలో పోషించాల్సిన కీలక పాత్ర గురించి చర్చించబడింది. సైకాలజిస్ట్ శ్రీనివాస్ "పేరెంట్ ప్రెజెన్స్ ఈజ్ మోర్ ఇంపార్టెంట్ దెన్ ప్రెజెంట్స్ (తల్లిదండ్రుల సమక్షం బహుమతులకంటే ముఖ్యమైనది) అనే అంశాన్ని క్షుణ్ణంగా పేరెంట్స్ కు వివరించారు. సెషన్‌లో పిల్లల స్క్రీన్ టైమ్ తగ్గించడం, తల్లిదండ్రులు, పిల్లల మధ్య అనుబంధాన్ని పెంపొందించడం, పిల్లలను సరైన దిశలో మలచడం వంటి ముఖ్యమైన విషయాలపై చర్చించబడింది. తల్లిదండ్రులు సానుకూలంగా స్పందించి ఈ కార్యక్రమంపై తమ అభిప్రాయాలను తెలియజేశారు. కెపిఎస్ కరస్పాండెంట్ గుజ్జేటి వెంకటేశ్ మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు రూపుదిద్దడంలో తల్లిదండ్రుల భాగస్వామ్యం ఎంత ముఖ్యమో వివరించడానికి ఇలాంటి కార్యక్రమాలు తోడుపడతాయని వివరించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా అకాడెమిక్స్ తో పాటు అల్ రౌండ్ డెవలప్మెంట్ కు తోడ్పడేలా ముందు ముందు కూడా ఈలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలియజేశారు.

## వివాహ మహోత్సవంలో పాల్గొన్న జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట నవంబర్ 8 (రిపబ్లిక్ న్యూస్)**
రాజమహేంద్రవరం %J.N% రోడ్‌లోని %SV% ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన నందిగామ సబ్ – డివిజనల్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఏ బి జె తిలక్ కుమార్తె వివాహమహోత్సవానికి ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు మరియు రాజమహేంద్రవరం అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు తో కలిసి జగ్గయ్యపేట శాసన సభ్యులు %ఉ% ఏపీ పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) హాజరయ్యారు. తాతయ్య నూతన దంపతులకు అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంలో కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు మరియు పలువురు ప్రముఖు లు పాల్గొన్నారు.



## పత్తి పంటను నాశనం చేసిన అడవి పందులు.



**పొన్న 8 నవంబర్ నవంబర్( ప్రజా రిపబ్లిక్ న్యూస్):** సిరికొండ మండలం పొన్న గ్రామంలో అడవి పందుల బీభత్సం విపరీతంగా ఉంది. నిన్న రాత్రి పొన్న గ్రామంలో ఓ రైతు నవ్గారే. రుక్మిణి బాయి మూడెకరాల పత్తి పంటను వేశారు. మంచి పూత కథ కాయడంతో రైతు ముఖంలో ఆనందం వెల్లువెచ్చిన సమయంలో హఠాత్తుగా నిన్న రాత్రి అడవి పందులు పత్తి పంటను నాశనం చేశాయి.మూడు ఎకరాల పత్తి పంటను పూర్తిగా నేలమట్టం చేశాయి. అప్పులు చేసి పత్తి పంట వేసిన పంటను పందులు పాడు చేసిన పంటను చూసి ఆవేదన వ్యక్తం చేశారు. పందుల భారి నుండి మా పంటలను రక్షించాలని ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని రైతులు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

## నందిగామలో పూల రాంబాబు నూతన గృహప్రవేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 8 (రిపబ్లిక్ న్యూస్)**
ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణంలోని యాదవ బజార్ ప్రాంతంలో వైస్సార్సీపీ నాయకులు పూల రాంబాబు నూతన గృహప్రవేశంకార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది.
ఈ కార్యక్రమంలో నందిగామ మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు పాల్గొని పూల రాంబాబు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబం సుఖశాంతులతో, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో స్థానిక వైస్సార్సీపీ నాయకులు, పార్టీ కార్యకర్తలు, బంధుమిత్రులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో హాజరై గృహ ప్రవేశ వేడుకను విజయవంతం చేశారు.

## బాపట్ల ఎమ్మెల్యే కుమారుని వివాహ మహోత్సవంలో ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య



**ఎన్టీఆర్ జిల్లా నందిగామ నవంబర్ 8 (రిపబ్లిక్ న్యూస్)**గుంటూరు బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మరియు హరికుమారి కుమారుడు రాకేష్ వర్మ వివాహ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ వేడుకలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. శనివారం రాత్రి మంగళగిరి వద్ద ఉన్న సీకే కన్వెన్షన్ హాల్‌లో ఈ వివాహ మహోత్సవం వైభవంగా జరిగింది. వధూవరులు రాకేష్ వర్మ %-% రూప నాగదేవిక ల వివాహ కార్యక్రమం సాంప్ర దాయబద్ధంగా జరిగింది.

## కంకిపాడులో అయ్యప్ప స్వామి పడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నేతలు





**కృష్ణాజిల్లా కంకిపాడు నవంబర్ 8 (రిపబ్లిక్ న్యూస్)**
కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గం కంకిపాడు గ్రామంలో జనసేన నాయకులు, సెంట్రల్ ఆంధ్ర కో కన్వీనర్ బొల్లం విరణ్ కుమార్ నిర్వహించిన అయ్యప్ప స్వామి పడి పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను పాల్గొని, అయ్యప్ప స్వామి ఆశీర్వాదం పొందారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, “అయ్యప్ప స్వామి భక్తి మనలో నియమం, నియంత్రణ, సేవాభావం కలిగించే ఆధ్యాత్మిక శక్తి” అని పేర్కొన్నారు. కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు మరియు స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇండస్ట్రియల్ హబ్‌గా కుప్పం

### కుప్పం దశ మార్చేలా ప్రాజెక్టులు
### 22,330 మందికి ఉపాధి కల్పన
### ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి
### పలు పరిశ్రమలకు శంకుస్థాపన
### వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం



అమరావతి **న,నవంబర్ 08,(రిపబ్లిక్ న్యూస్):** ముఖ్యమంత్రి చంద్రబాబు తన సొంత నియోజకవర్గమైన కుప్పం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. పారిశ్రామిక ప్రగతికి పెద్దపీట వేస్తూ, ఒకే రోజు ఏకంగా ఏడు భారీ పరిశ్రమలకు వర్చువల్ గా శంకుస్థాపన చేశారు. రూ.2,203 కోట్ల పెట్టుబడులు తీసుకువచ్చే ఈ పరిశ్రమల కోసం 241 ఎకరాల స్థలం కేటాయించారు. ఈ ప్రాజెక్టుల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 22,330 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఒకప్పుడు అత్యంత వెనుకబడిన ప్రాంతంగా ఉన్న కుప్పాన్ని పారిశ్రామిక హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమని ఈ సందర్భంగా సీఎం స్పష్టం చేశారు. కుప్పం నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఏర్పాటు కానున్న ఈ ఏడు సంస్థల్లో దేశంలోని దిగ్గజ కంపెనీలు ఉన్నాయి. ఆదిత్య బిర్లా గ్రూప్‌కు చెందిన హిందాల్కో సంస్థ రూ.586 కోట్లతో మొబైల్, ల్యాప్‌టాప్ వంటి టెక్ పరికరాల విడిభాగాల తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయనుంది. శ్రీజా డైరీ రూ.290 కోట్లతో సమీకృత డెయిరీ, పశువుల మేత ప్లాంటును, ఏస్ ఇంటర్నేషనల్ సంస్థ రూ.525 కోట్లతో గ్రీన్ ఫీల్డ్ డెయిరీ ఉత్పత్తుల కాంప్లెక్స్‌ను, ఎస్వీఎఫ్ సోయా రూ.373 కోట్లతో వంట నూనెల తయారీ యూనిట్‌ను స్థాపించనున్నాయి. వీటితో పాటు మదర్ డైరీ రూ.260 కోట్లతో పండ్ల రసాల యూనిట్‌ను, ఇ-రాయిస్ ఈవీ రూ.200 కోట్లతో ఎలక్ట్రిక్ వాహనాల తయారీ కేంద్రాన్ని, అలీప్ సంస్థ రూ.27 కోట్లతో మహిళా పారిశ్రామికవేత్తల కోసం ప్రత్యేక పార్కును అభివృద్ధి చేయనుంది. ఈ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు పూర్తి సహకారం అందిస్తున్నామని తెలిపారు. సింగిల్ విండో విధానం ద్వారా పరిశ్రమలకు త్వరితగతిన అనుమతులు ఇస్తున్నామని, భవిష్యత్తులో స్పేస్ సిటీ, డ్రోన్ సిటీ, ఏరో స్పేస్ సిటీలను ఏర్పాటు చేయబోతున్నామని ప్రకటించారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు కూడలిగా ఉన్న కుప్పం భౌగోళిక ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకొని మౌలిక సదుపాయాల కల్పనకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామని వివరించారు.ఈ పరిశ్రమల రాకతో కేవలం యువతకు ఉద్యోగాలే కాకుండా, స్థానిక రైతులు, మహిళలకు కూడా ఎంతో ప్రయోజనం చేకూరనుంది. శ్రీజా డెయిరీ రోజుకు నాలుగు లక్షల లీటర్ల పాలను, మదర్ డైరీ పండ్లను, ఎస్వీఎఫ్ సోయా స్థానిక పంట ఉత్పత్తులను కొనుగోలు చేస్తాయని, దీనివల్ల పాడి, వ్యవసాయ రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని సీఎం తెలిపారు. ప్రత్యేకంగా మహిళల కోసం అలీప్ సంస్థ నిర్మిస్తున్న ‘మహిళా శక్తి భవన్’ ద్వారా 4,000 మందికి ఉపాధి, శిక్షణ లభిస్తాయని చెప్పారు. ఈ ఏడాదిలో డ్వాక్రా, మెప్మా సంఘాల నుంచి లక్ష మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. “వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్, వన్ ఫ్యామిలీ-వన్ ఏఐ నిపుణుడు అనే పాలసీలతో చరిత్రను తిరగరాస్తాం” అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఈ ఏడు కంపెనీలే కాకుండా త్వరలోనే రూ.6,339 కోట్ల పెట్టుబడితో మరో 8 సంస్థలు కుప్పానికి రానున్నాయని, వాటి ద్వారా అదనంగా 43 వేల మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయని చంద్రబాబు శుభవార్త చెప్పారు. దీంతో బ్యాటరీ టెక్నాలజీ, మెడికల్ డివైసెస్, ఫుడ్ లాజిస్టిక్స్ వంటి రంగాల్లో కుప్పం కీలక కేంద్రంగా మారనుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కరవును దూరం చేసేందుకు 700 కిలోమీటర్ల దూరం నుంచి హంద్రీ-నీవా జలాలను కుప్పానికి తీసుకొచ్చామని, దీంతో తాగు, సాగు, పారిశ్రామిక అవసరాలకు నీటి కొరత ఉండదని హామీ ఇచ్చారు. సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ, సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని ఆయన పునరుద్ఘాటించారు.

# రేవంత్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు వెల్లువ

### శుభాకాంక్షలు తెలిపిన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ
### రాజకీయా నేతలు, సినీ, క్రీడా ప్రముఖులు విష్



న్యూఢిల్లీ,,**నవంబర్ 08,(రిపబ్లిక్ న్యూస్):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ రోజు 56వ పుట్టినరోజు జరుపుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఆయనకు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు చెబుతున్నారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ .. తెలంగాణ సీఎం కు బర్త్ డే శుభాకాంక్షలు తెలిపారు. రేవంత్ ఆయు ఆరోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని కోరుతూ ట్వీట్ చేశారు. అటు రేవంత్ రెడ్డి రాజకీయ గురువు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు రేవంత్ రెడ్డికి ఎక్స్ వేదికగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అటు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఏపీ మంత్రి నారా లోకేష్ బర్త్ డే విషెస్ తెలియజేసారు. అటు సినీ రంగం నుంచి మాజీ కేంద్ర మంత్రి మెగాస్టార్ చిరంజీవి రేవంత్ రెడ్డికి బర్త్ డే విషెస్ తెలిపారు. అటు సినీ రంగం నుంచి గతంలో లాగా ఎవరు బర్త్ డే విషెస్ ఇప్పటి వరకు చెప్పలేదు. తర్వాత చెబుతారా అనేది చూడాలి. అటు రేవంత్ మంత్రివర్గ సహచరులు ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అటు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేతో పాటు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ .. రేవంత్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు చెబుతారా లేదా అనేది చూడాలి. రేవంత్ రెడ్డి 1969 నవంబర్ 8 ఉమ్మడి పాలమూరు జిల్లాలో జన్మించారు. మహబూబ్ నగర్ వంగూరు మండలం కొండారెడ్డిపల్లి రేవంత్ రెడ్డి స్వగ్రామం.ఎనుముల రేవంత్ రెడ్డి కుటుంబం చాలా పెద్దది. రేవంత్‌కు ఏడుగురు సోదరులు, ఒక సోదరి ఉన్నారు. రేవంత్ రెడ్డికి భార్య, కుమార్తె, అల్లుడు మనవడు రియాన్ష్ రెడ్డి ఉన్నారు. రేవంత్‌కు రాజకీయంగా, వ్యాపారపరంగా సోదరులు అండగా నిలుస్తుండడం విశేషం. తొలి దశలో రేవంత్ రెడ్డి పెయింటింగ్ పని చేశారని అక్కడి గ్రామస్తులు, అతడి సన్నిహితులు చెబుతున్నారు. అనంతరం వ్యాపారం చేస్తూ రాజకీయాల్లోకి వచ్చి విజయవంతమయ్యారు. ఏబీవీపీ కార్యకర్తగా పనిచేసిన రేవంత్ రెడ్డి.. ఆర్ఎస్ఎస్‌కు చెందిన ‘జాగృతి’ అనే వార పత్రికలో పని చేశారు. ఆ క్రమంలో సంఘ్ పరివార్ తో రేవంత్‌కు మంచి అనుబంధం ఉంది. తదనంతరం అప్పటి టీఆర్ఎస్ పార్టీ (బీఆర్ఎస్)లో చేరి కార్యకర్తగా పని చేశారు. బీఆర్ఎస్ పార్టీలో రేవంత్ గులాబీ కార్యకర్తగా చురుగ్గా పాల్గొన్నారు. ఆ పార్టీ సీనియర్ నాయకుడు, ప్రస్తుత మాజీమంత్రి హరీశ్ రావు వెంట రేవంత్ రెడ్డి తిరిగాడు. స్వతంత్ర అభ్యర్థిగా జెడ్పీటీసీగా పోటీచేసిన రేవంత్ రెడ్డి అప్పటి టీఆర్ఎస్ పార్టీ మద్దతుగా గెలిచారు. ఆ తర్వాత తెలుగుదేశం పార్టీలో చేరారు.తెలుగుదేశం పార్టీ నుంచి కొడంగల్ ఎమ్మెల్యేగా గెలిచారు. ఎమ్మెల్సీ ఓటు విషయంలో ఓటుకు నోటుకు పాల్పడుతూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు. ఈ కేసులో అరెస్ట్ కావడం రేవంత్ జీవితాన్ని కీలక మలుపు తిప్పింది. ఇప్పటికీ ఈ కేసులో కోర్టులో పెండింగ్ లో ఉంది. అదృష్టం వెన్నంటి ఉండి చిన్న వయసులో పీసీసీ అధ్యక్షుడిగా ఉంటూ తెలంగాణ రాష్ట్రంలో తొలిసారి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురాగలిగారు. దీంతో ఆయన తెలంగాణ రెండో ముఖ్యమంత్రి అయ్యారు. రేవంత్ రెడ్డి దూకుడుగా వ్యవహరించడం.. ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం.. దురుసు ప్రవర్తన, భాష అనేది రేవంత్ రెడ్డికి చెడ్డపేరు తీసుకొస్తున్నాయి.

# రాజ్‌తరుణ్ హీరోగా చిరంజీవ

## దర్శకత్వ కోరిక తీర్చుకున్న జబర్దస్త్ అదిరే అభి

'జబర్దస్త్'తో బుల్లితెర ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించిన వేణు, ధన్‌రాజ్‌లాంటి కమెడియన్లు.. దర్శకులుగా ఎమోషనల్ చిత్రాలు తీసి మెప్పించారు. అదే షోతో సందడి చేసిన అదిరే అభి (అభినయ కృష్ణ) డైరెక్టర్ కావాలన్న తన ఎన్నో ఏళ్ల కలను 'చిరంజీవ'తో నెరవేర్చుకున్నారు. సోషియో ఫాంటసీ టచ్‌తో ఎంటర్‌టైనర్‌గా దాన్ని రూపొందించారు. రాజ్‌తరుణ్ హీరో, కుషిత కల్లపు హీరోయిన్‌గా తీసిని మూవీ ఓటీటీ 'ఆహా' లో రిలీజ్ అయింది. హైదరాబాద్‌కు చెందిన శివ (రాజ్‌తరుణ్)కు దూకుడెక్కువ. ఆ వేగమే అతడిని అంబులెన్స్ డ్రైవర్‌ని చేస్తుంది. ఇతరుల ఆయుష్షు ఎప్పటి వరకూ ఉందో తెలుసుకునే పవర్ తనకు ఉందని ఓ రోడ్డు ప్రమాదంతో శివకు అర్థమవుతుంది. దాన్ని 'క్యాష్' చేసుకుని, తన అప్పులన్నీ తీర్చేయాలని నిర్ణయించుకుంటాడు. కార్పొరేటర్ సత్తు పహిల్వాన్‌తో ఓ డీల్ మాట్లాడతాడు. ఆ ఒప్పందమేంటి? డబ్బు కోసం అలా చేయడం తప్పని భావించిన తర్వాత శివ ఏం చేశాడు? ఓ భారీ ప్రమాదం నుంచి ఎంతోమందిని రక్షించేందుకు ప్రయత్నించిన శివకీ, స్థానిక ఎమ్మెల్యేకీ ఉన్న వైరం ఏంటి? తోటి మనిషి ఆయుష్షు ఎంతో చెప్పే వరం శివకు ఎలా వచ్చింది? తదితర అంశాల సమాహారమే 'చిరంజీవ'.అకాల మరణం చెందిన హీరో నరకానికి వెళ్లి.. యముడిని ప్రశ్నించడాన్ని, యముడే భూమ్మీదకు రావడాన్ని కొన్ని చిత్రాల్లో చూశాం. 'చిరంజీవ' కూడా అలా యముడి చుట్టూ అల్లుకున్న కథే. కానీ, ఇందులో ఆయన గురించి చెప్పే సన్నివేశాలే తప్ప ప్రత్యేకంగా పాత్రంటూ ఉండదు. మనిషి చావుకు నిజంగా యమధర్మారాజే కారకుడా? అని ప్రశ్నించుకునేలా చేస్తుందీ చిత్రం.




హీరో పొందిన వరం గురించి సినిమా ప్రారంభంలోనే తెలుస్తుంది. దాన్ని ఎలా వాడాడన్నదే కీలకం. అంబులెన్సు డ్రైవర్‌గా కథానాయకుడి పరిచయం, వెహికల్‌ను వేగంగా నడపకపోవడాన్ని కారణంగా చెబుతూ మృతుల బంధువులు అతడితో వాగ్వాదానికి దిగడం, దాంతో అతడు మరో ఉద్యోగం కోసం ప్రయత్నాలు చేయడం.. ఇలా సరదా సన్నివేశాలతో ప్రారంభమవుతుందీ సినిమా. చిన్న ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్‌తోనే శివ బాల్యం, కుటుంబ నేపథ్యం, అతడిది మామూలు జాతకం కాదని ప్రేక్షకుడికి అర్థమవుతుంది. అయితే కథను 'యమలోకా'నికి షిఫ్ట్ చేయకుండా జనజీవన స్రవంతి చుట్టూనే తిప్పారు. అందుకే ఇందులో విజువల్స్ కన్నా వాస్తవానికే అధిక ప్రాధాన్యముంది. తనకున్న వరమేంటో ఒకానొక సమయంలో గ్రహించిన శివ.. దాని ద్వారా డబ్బులు సంపాదించే ప్రయత్నాలు నవ్వులు పూయిస్తాయి. అయితే, లాజిక్స్ పట్టించుకోకపోతేనే అందులోని ఫన్ ఆస్వాదించగలం. అనుకోకుండా ఓ గుడికి వెళ్లిన శివలో మార్పు వచ్చినప్పటి నుంచి కథ మరో టర్న్ తీసుకుంటుంది. దాని కోసం అల్లుకున్న ఎమోషనల్ సీన్లు పెద్దగా ప్రభావం చూపవు. ఎమ్మెల్యే- శివల మధ్య చిత్రీకరించిన ఘర్షణ సీక్వెన్స్‌లోనూ కామెడీని జోడించడంతో అది ఇంపాక్ట్ క్రియేట్ చేయలేకపోయింది. తన బాడీ లాంగ్వేజ్‌కు తగ్గ రోల్ కావడంతో రాజ్ చెలరేగిపోయారు. హీరోయిన్ కుషిత కల్లపు అందం, అభినయంతో ఆకట్టుకుంటుంది. రచ్చ రవి తదితరులు చిన్న పాత్రల్లో సందడి చేశారు. దర్శకుడిగా అభి తొలి ప్రయత్నం మెప్పిస్తుంది.

# చక్‌దే ఎక్స్‌ప్రెస్ విడుదలలో కదలిక



మహిళల వన్డే ప్రపంచ కప్‌ను టీమ్ఇండియా సగర్వంగా సొంతం చేసుకొని చరిత్ర సృష్టించింది. ఈ నేపథ్యంలో అనుష్క శర్మ నటించిన 'చక్‌దే ఎక్స్‌ప్రెస్' మరోసారి చర్చనీయాంశమవుతోంది. అనుష్క శర్మ ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమా షూటింగ్ ఏడేళ్ల క్రితం పూర్తయినా ఇప్పటివరకూ విడుదలకు నోచుకోలేదు. అయితే, ఇటీవల మన అమ్మాయిలు ప్రపంచ కప్ సాధించిన నేపథ్యంలో ఈ సినిమా విడుదల చేయాలని అభిమానులు పోస్టులు పెట్టడంతో.. నిర్మాతలు దీన్ని రిలీజ్ చేయాలని భావిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ సినిమా విడుదల కోసం నెట్‌ఫ్లిక్స్‌తో చిత్రబృందం చర్చలు కూడా జరిపినట్లు తెలుస్తోంది. 'చక్‌దే ఎక్స్‌ప్రెస్' కోసం అనుకున్న దానికంటే బడ్జెట్ ఎక్కువవడంతో అభిప్రాయ భేదాలు వచ్చి సినిమా విడుదల ఆగిపోయిందని ఆంగ్ల మీడియా కథనాలు పేర్కొన్నాయి. అయితే వన్డే ప్రపంచకప్‌ను భారత అమ్మాయిలు గెలుచుకున్న నేపథ్యంలో దీన్ని ఇప్పుడు విడుదల చేస్తే ఆదరణ సొంతమవుతుందని చిత్రబృందం భావించినట్లు తెలుస్తోంది. ఈ నెలలోనే దీనిపై తుదినిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.భారత దిగ్గజ మహిళా క్రికెటర్ ఝులన్ గోస్వామి జీవితం ఆధారంగా.. అనుష్కశర్మ ప్రధాన పాత్రధారిగా 'చక్‌దే ఎక్స్‌ప్రెస్' రూపొందింది. ఈ చిత్రానికి ప్రొసిత్‌రాయ్ దర్శకత్వం వహించగా, కర్నేష్ శర్మ నిర్మాతగా వ్యవహరించారు. హర్మన్‌ప్రీత్ కౌర్ సేన ప్రపంచకప్ గెలిచినప్పుడు ఈ సినిమాను విడుదల చేయాలని కోరుతూ అభిమానులు పోస్టులు పెట్టిన విషయం తెలిసిందే.

# రజనీకి అరుదైన గౌరవం

## అంతర్జాతీయ చలనచిత్రోత్సవంలో సన్మానం



భారతీయ చలనచిత్ర పరిశ్రమకు సుదీర్ఘకాలం పాటు విశిష్ట సేవలు అందించిన సూపర్‌స్టార్ రజనీకాంత్‌కు అరుదైన గౌరవం దక్కనుంది. ఇటీవల నట జీవితంలో 50 ఏళ్ల ఘన ప్రస్థానం పూర్తి చేసుకున్న సందర్భంగా 56వ అంతర్జాతీయ చలనచిత్ర ఉత్సవం ముగింపు వేడుకలో రజనీకాంత్‌ను సన్మానించనున్నారు. ఈ సన్మానం ఐఎఫ్ఎఫ్ఐకి ప్రత్యేక ఆకర్షణగా నిలవనుండగా.. గోవా వేదికగా నవంబర్ 20 నుంచి 28 వరకు ఈ వేడుక జరుగనుంది. బస్ కండక్టర్‌గా జీవితం ప్రారంభించిన శివాజీ రావు గైక్వాడ్ అలియాస్ రజనీకాంత్? 1975లో లెజెండరీ దర్శకుడు కె. బాలచందర్ రూపొందించిన 'అపూర్వ రాగంగళ్' చిత్రంతో నట జీవితాన్ని ప్రారంభించారు. అప్పటి నుంచి వెనుదిరిగి చూడకుండా, తనదైన స్టైల్‌తో, విలక్షణమైన పాత్రలతో కోట్లాది మంది అభిమానుల హృదయాలలో చెరగని ముద్ర వేశారు. తన యాక్షన్, స్టైలింగ్‌తో ఇండియా అంతటా సూపర్‌స్టార్‌గా గుర్తింపు సాధించాడు. ఇక ఈ ఎఈఈఎ వేడుకల్లో గురు దత్, రాజ్ ఖోస్లా, రిత్విక్ ఘటక్, పి. భానుమతి, భూపేన్ హజారికా వంటి పలు దిగ్గజ కళాకారుల శత జయంతి వేడుకలు కూడా జరగనున్నాయి. ఈ తొమ్మిది రోజుల ఉత్సవంలో 81 దేశాల నుండి 240కి పైగా చలనచిత్రాలను ప్రదర్శించనున్నారు.

# యాడ్స్‌తో మహేష్ మేనకోడలు.. స్టన్నింగ్ సర్ ప్రైజ్

ఘట్టమనేని ఫ్యామిలీ నుంచి మరో స్టార్ కిడ్ లాంచ్‌కు రెడీ అవుతున్న విషయం తెలిసిందే. సూపర్ స్టార్ మహేష్ బాబు మేనకోడలు, మంజుల కూతురు జాన్వీ స్వరూప్ హీరోయిన్‌గా ఎంట్రీ ఇవ్వబోతోందని రీసెంట్‌గా అఫీషియల్ న్యూస్ వచ్చేసింది. ఈ న్యూస్‌తో ఘట్టమనేని ఫ్యాన్స్, మూవీ లవర్స్ ఫుల్ ఖుషీలో ఉన్నారు. అయితే, తన ఫస్ట్ మూవీ సెట్స్ మీదకు వెళ్లకముందే, జాన్వీ కెమెరా ముందు తన టాలెంట్ చూపించేయడం విశేషం. లేటెస్ట్ గా, ఈ స్టార్ కిడ్ ఒక ఫేమస్ జ్యువెలరీ బ్రాండ్ "కౌశిక్ గోల్డ్ అండ్ డైమండ్స్"కు బ్రాండ్ అంబాసిడర్‌గా మారింది. దీనికి సంబంధించిన యాడ్స్, ఫోటోషూట్స్ ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తున్నాయి. ఇవి నార్మల్ కమర్షియల్స్‌లా లేవు. ఒక భారీ బడ్జెట్ సినిమా టీజర్‌ను తలపించేలా, చాలా రిచ్‌గా, రాయల్‌గా ప్లాన్ చేశారు. ముఖ్యంగా జాన్వీ లుక్స్ అదుర్స్ అనిపిస్తున్నాయి. ఒక యాడ్‌లో రాయల్ లెహంగాలో, డైమండ్ జ్యువెలరీలో.. మరో యాడ్‌లో పక్కా ట్రెడిషనల్ పట్టుచీర, టెంపుల్ గోల్డ్ జ్యువెలరీలో.. ఇలా రెండు వేరియేషన్స్‌లో జాన్వీ చాలా గ్రేస్‌ఫుల్‌గా, హీరోయిన్ మెటీరియల్‌లా కనిపిస్తున్నారు. అంతేకాదు, ఒక వెడ్డింగ్ కాన్సెప్ట్ యాడ్‌లో జాన్వీతో పాటు తన తల్లి మంజుల కూడా స్క్రీన్ షేర్ చేసుకోవడం మరో హైలైట్. కూతురిని పెళ్లికూతురిగా రెడీ చేస్తున్న తల్లిగా మంజుల కనిపించారు. ఈ తల్లీకూతుళ్ల కాంబో యాడ్‌కు స్పెషల్ అట్రాక్షన్ తెచ్చింది. వాళ్ల మధ్య కెమిస్ట్రీ చాలా నాచురల్‌గా వర్కవుట్ అయింది. నిజానికి జాన్వీకి కెమెరా కొత్తేమీ కాదు. గతంలో 'మనసుకు నచ్చింది' సినిమాలో చిన్న రోల్ చేసింది. కానీ, ఇలా ఒక బ్రాండ్‌కు ఫేస్‌గా మారి, ఫుల్ గ్లామర్‌తో, ప్రొఫెషనల్ యాక్టర్‌లా కనిపించడం ఇదే ఫస్ట్ టైమ్. తన డెబ్యూ మూవీకి ముందే.. ఈ యాడ్స్ ద్వారా కెమెరా ముందు ఎలా మెప్పించాలో ఫుల్ ప్రాక్టీస్ చేసేస్తోందన్నమాట. లుక్స్ పరంగా, కాన్ఫిడెన్స్ పరంగా జాన్వీ 100% రెడీ అని ఈ యాడ్స్ క్లారిటీ ఇచ్చేశాయి. రీసెంట్‌గా మంజుల చెప్పినట్టే.. జాన్వీ డెబ్యూ మూవీకి సంబంధించిన డైరెక్టర్, ప్రొడక్షన్ బ్యానర్ అన్నీ లాక్ అయ్యాయట. త్వరలోనే అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రానుంది. ఈ యాడ్స్‌తోనే ఇంత రచ్చ చేసిన జాన్వీ, ఇక సిల్వర్ స్క్రీన్ మీద ఎలా మెరుస్తుందో చూడాలని మహేష్ బాబు ఫ్యాన్స్, ఘట్టమనేని ఫ్యామిలీ ఫాలోవర్స్ ఈగర్‌గా వెయిట్ చేస్తున్నారు.



# కశ్మీర్‌లో వాలిన అనుమానం పక్షి




సిద్దు జొన్నలగడ్డ నటించిన డీజే టిల్లు సినిమాతో రైటర్ కమ్ డైరెక్టర్‌గా గ్రాండ్ ఎంట్రీ ఇచ్చాడు విమల్ కృష్ణ. తాజాగా విమల్ కృష్ణ మరో క్రేజీ ఎంటర్‌టైనర్‌తో వినోదాన్ని అందించేందుకు రెడీ అవుతున్నాడు. రాగ్ మయూర్, మెరిన్ ఫిలిప్ లీడ్ రోల్స్‌లో నటిస్తోన్న చిత్రం అనుమాన పక్షి. ఈ మూవీ టీం కశ్మీర్ షెడ్యూల్ పూర్తి చేసుకుంది. జీరో అనుమానంతో కశ్మీర్ షెడ్యూల్ పూర్తయిందంటూ ట్వీట్ చేశారు మేకర్స్. ఈ సందర్భంగా షూటింగ్ లొకేషన్‌లో రాగ్‌మయూర్ అండ్ టీం దిగిన ఫొటోలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఈ చిత్రాన్ని చిలకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజీవ్ చిలకా, రాజేశ్ జగ్‌తియాని, హిరాచంద్ దండ్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఆ ఒక్కటి అడక్కు తర్వాత చిలకా ప్రొడక్షన్స్ బ్యానర్‌లో వస్తోన్న సినిమా కావడంతో క్యూరియాసిటీ పెరిగిపోతుంది. ఫన్ ఎంటర్‌టైనర్‌గా వస్తోన్న ఈ చిత్రానికి శ్రీచరణ్ పాకాల మ్యూజిక్ కంపోజర్‌గా పనిచేస్తున్నాడు. ప్రిన్స్ సెసిల్, చరిత్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సునీల్ కుమార్ నామా సినిమాటోగ్రఫర్‌గా వ్యవహరిస్తున్న ఈ చిత్రం త్వరలోనే థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది.

# 'చికిరి చికిరి' సాంగ్ ఆల్ టైమ్ రికార్డ్... యూట్యూబ్ లో ప్రభంజనం




గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న తాజా చిత్రం 'పెద్ది' నుంచి విడుదలైన తొలి పాట భారత సినీ చరిత్రలోనే సరికొత్త రికార్డు సృష్టించింది. 'చికిరి చికిరి' అంటూ సాగే ఈ పాట, ఇండియన్ సినిమాలో అత్యధిక వ్యూస్ సాధించిన పాటగా నిలిచి సంచలనం రేపింది. అత్యంత వేగంగా 32 మిలియన్ల వ్యూస్ సంపాదించింది. అన్ని భాషల్లో కలిపి 46 మిలియన్ల వ్యూస్ తో దూసుకుపోతోంది. ఈ విషయాన్ని చిత్ర బృందం అధికారికంగా ప్రకటించడంతో మెగా అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు.'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ సినిమాపై మొదటి నుంచి భారీ అంచనాలున్నాయి. దానికి తోడు సంగీత దిగ్గజం ఏఆర్ రెహమాన్ స్వరాలు సమకూర్చడంతో సినిమా స్థాయి మరింత పెరిగింది. రామ్ చరణ్, బుచ్చిబాబు, రెహమాన్ కలయికలో వచ్చిన ఈ మొదటి పాటకే అద్భుతమైన స్పందన లభించడం విశేషం. పాటలోని విజువల్స్, రామ్ చరణ్ డ్యాన్సింగ్ ఎనర్జీ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.మైత్రీ మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ పతాకాలపై వెంకట సతీష్ కిలారు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.